# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 271, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -29 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## అండర్-19 మహిళల వరల్డ్ కప్ : తెలుగమ్మాయి త్రిష వరల్డ్ రికార్డ్



- మలేసియాలో అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్
- టీమిండియా-స్కాట్లాండ్ మ్యాచ్
- 20 ఓవర్లలో 1 వికెట్ కు 208 పరుగులు చేసిన టీమిండియా
- 59 బంతుల్లో 110 పరుగులు చేసిన త్రిష
- అండర్-19 వరల్డ్ కప్ చరిత్రలో తొలి సెంచరీ సాధించిన బ్యాటర్ గా రికార్డ్

## అక్రమ వలసదారులపై 'ఏది సరైనదో' ప్రధాని మోడీ అదే చేస్తారు




వాషింగ్టన్ : అక్రమ వలసదారులపై 'ఏది సరైన పనో' ప్రధాని నరేంద్ర మోడీ అదే చేస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఈ విషయమై భారత్‌తో చర్చలు సాగుతున్నాయని ట్రంప్ తెలియజేశారు. ఫ్లోరిడా నుంచి జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు తిరుగు ప్రయాణంలో ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయి




- ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడి
- రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని వివరణ
- చిన్నపిల్లలు, వృద్ధులపై లైంగిక దాడులు సిగ్గుపడాల్సిన విషయమన్న డీజీపీ

## మన హైదరాబాద్‌కు విలువైన మొక్కలను తీసుకువచ్చారు: చిరంజీవి

- రంగారెడ్డి జిల్లాలో 150 ఎకరాల్లో ఎక్స్‌పీరియం పార్క్‌ను తీర్చిదిద్దిన రాందేవ్ రావు
- పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.. పాల్గొన్న చిరంజీవి
- తనకు రాందేవ్ రావు అరుదైన మొక్కలు ఇచ్చారని వెల్లడి
- రియల్ ఎస్టేట్ బిజినెస్ కాకుండా... పార్క్‌ను తీర్చిదిద్దారని కితాబు



హైదరాబాద్ : విలువైన భూమి ఉంటే ఎవరైనా రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసుకుంటారని, కానీ రాందేవ్ రావు ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును ఏర్పాటు చేశారని మెగాస్టార్ చిరంజీవి కొనియాడారు. హైదరాబాద్‌కు విలువైన మొక్కలను తీసుకువచ్చారన్నారు.

# ప్రపంచస్థాయి ఎక్స్‌పీరియం పార్క్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్...

- రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్క్
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏకంగా 150 ఎకరాల్లో ఈ పార్క్ ఏర్పాటు
- ఇందులో 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న 25వేల జాతుల మొక్కలు, చెట్లు, వృక్షాలు
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు




తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్క్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో మిగతా..2లో

## రెండు విడుతలుగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు.. 31న ప్రసంగించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభం కానున్నాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. మంగళవారం విడుదలైన పార్లమెంటరీ బులిటెన్ ప్రకారం.. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడుతారు.

# క్యాబ్స్ లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులు: సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- టీడీపీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు దిశానిర్దేశం
- ఏ స్థాయి వాళ్లయినా క్యాబ్స్ లో సభ్యులుగా ఉండాలని స్పష్టీకరణ



అమరావతి : టీడీపీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంచార్జ్‌లతో సీఎం చంద్రబాబు నాయుడు నేడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై కీలక సమీక్ష చేపట్టారు. క్యాబ్స్‌లో సభ్యులుగా ఉంటేనే మిగతా..2లో

## తులసిబాబుకు టీడీపీకి సంబంధం లేదన్న పల్లా ప్రకటన సంతోషం కలిగించింది



- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అనుచరుడిగా తులసిబాబు కార్యకలాపాలు
- క్లారిటీ ఇచ్చిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- తులసిబాబుకు టీడీపీకి సంబంధం లేదని స్పష్టీకరణ
- పల్లా ప్రకటనను స్వాగతిస్తున్నామన్న రఘురామ
- గుడివాడ ప్రజలకు దీపావళి వచ్చిందని వెల్లడి

## ప్రపంచంలో ప్రజాశక్తి కంటే గొప్పదేదీ లేదని రుజువు చేసిన గడ్డ నల్లగొండ : కేటీఆర్



: ఈ ప్రపంచంలో ఏ శక్తీ ప్రజా శక్తి కంటే గొప్పది కాదని, ఆ విషయాన్ని రుజువు చేసిన గడ్డ ఈ పోరాటాల నల్లగొండ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. మంగళవారం నల్లగొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇయ్యాల ఇక్కడి నుంచి అధికారంలో ఉన్నోళ్లు చక్రవర్తుల లెక్క, రారాజుల లెక్క విర్రవీగుతున్నరని, తాను పోరాట వీరులంటున్నది వాళ్లను కాదని అన్నారు. అప్పటి నియంత పాలకుడికి వ్యతిరేకంగా, ధైర్యంగా పోరాటం చేసిన వారి గురించి మాట్లాడుతున్నానని చెప్పారు. 'ప్రపంచంలో ఏ శక్తి గూడా ప్రజాశక్తి కంటే గొప్పది కాదు.

## తెలంగాణ సాంస్కృతిక వైభవం నాగోబా జాతర



హైదరాబాద్: ఆసియాలోనే రెండో అతిపెద్ద ఆదివాసి వేడుక అయిన నాగోబా జాతర మరికొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. సోమవారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో నాగోబాకు మెస్రం వంశీయులు మహాపూజ చేయనున్నారు. ఫిబ్రవరి 4 వరకు ఈ ఆధ్యాత్మిక వేడుక కొనసాగుతుంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వనమే ఆలంబనగా అత్యంత నియమ నిష్టలతో ఆదివాసీలందరూ జరుపుకునే వేడుక నాగోబా జాతర అని, గిరిజన సోదర, సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు. పుష్య అమావాస్య నాడు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో అంబరాన్నంటే మిగతా..2లో

## గద్దర్‌కు ఏ హోదాలో అవార్డ్ ఇవ్వాలి? రేపు ఉగ్రవాదులకూ ఇవ్వమంటారా?




- గద్దర్‌కు పద్మ అవార్డ్ ఇవ్వాలన్న కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై విష్ణువర్ధన్ రెడ్డి ఆగ్రహం
- రాజ్యాంగాన్ని విశ్వసించని వ్యక్తికి అవార్డు ఇస్తారా? అని నిలదీత
- గద్దర్ కూతురు ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉంది కాబట్టి అవార్డ్ ఇవ్వాలా? అని ప్రశ్న
- అవార్డుల గురించి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని వ్యాఖ్య

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు కీలక పాత్రను పోషిస్తాయి

## జనం రిపోర్టర్ జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి,జనం రిపోర్టర్: పత్రికా రంగంలో ప్రజలకు ప్రభుత్వానికి సారధిగా నిలుస్తూ తనదైన శైలిలో రానిస్తున్న పత్రిక జనం రిపోర్టర్ దిన పత్రిక అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.శనివారం రోజున చొప్పదండి మున్సిపాలిటీ కార్యాలయంలో జనం రిపోర్టర్ దిన పత్రిక క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరణ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం అందించడంలో తనదైన శైలిలో ముద్ర వేస్తూ అందరి మన్ననలు పొందున్న పత్రిక జనం రిపోర్టర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రం నీరజాభూం రెడ్డి,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,ఇప్పనపల్లి సాంబయ్య, కొత్తూరు మహేష్, పెరుమాండ్ల గంగయ్య, నిజానపురం చందు,కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, పెద్ది రాజేందర్, గుర్రం రాజేందర్రెడ్డి, రంగన్న, మావురపు రాములు,గుంటి స్వరూప,గుర్రం రమేష్,కొట్టె చంద్రయ్య, కళ్యాణ్ శ్రీనివాస్, నూనె చందు, పెద్ది శ్రీనివాస్,మైత్రి ఛానల్ రిపోర్టర్ సామల కిషోర్,జనం రిపోర్టర్ కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గుంటి సంపత్,అక్షర విజేత రిపోర్టర్ ఉదుత గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మన హైదరాబాద్‌కు విలువైన మొక్కలను తీసుకువచ్చారు: చిరంజీవి

మొదటి పేజి తరువాయి

రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో 150 ఎకరాల్లో రాందేవ్ రావు ఈ పార్కును ఏర్పాటు చేశారు. ఇందులో 25 వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు. ఈ పార్కులో రూ.1 లక్ష నుంచి రూ.3.5 కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలు ఉన్నాయి. పలువురు ప్రముఖులు ఇక్కడి మొక్కలను కొనుగోలు చేశారు. రాందేవ్ రావు ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్‌పీరియంను తీర్చిదిద్దారు. రాక్ గార్డెన్, 1500 మంది కూర్చునేలా యాంపీ థియేటర్ తదితరాలను ఏర్పాటు చేశారు. ఈ పార్కును ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ మాట్లాడుతూ... పొద్దుటూరు ప్రదేశం తనకు ముందే తెలుసన్నారు. తాను ఇల్లు కట్టుకున్నప్పుడు రాందేవ్ తనకు కొన్ని మొక్కలు ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. మా ఇంట్లో పెంచుకుంటున్న ఆ మొక్కలను చూస్తే తనకు ఎంతో ఆహ్లాదకరంగా అనిపిస్తుందన్నారు. హైదరాబాద్‌కు ఇలాంటి మొక్కలను తీసుకురావడం అభినందనీయమన్నారు. రాందేవ్ తనకు వ్యాపారవేత్తలా కాకుండా కళాకారుడిలా కనిపించాడని కితాబునిచ్చారు. "రాందేవ్‌తో నా పరిచయం ఇప్పటిది కాదు. ఈ ఎక్స్‌పీరియం పార్కుని మీ అందరి కంటే ముందుగా నేను చూశాను. 2000వ సంవత్సరంలోనే దీని గురించి రాందేవ్ నాతో పంచుకున్నారు. 2002 నుంచి నేను కూడా రాందేవ్ వద్ద నుంచి మొక్కల్ని తెప్పించుకుంటూనే ఉన్నాను. మా ఇంట్లో ఉండే అనేక రకాల మొక్కలు, చెట్లు రాందేవ్ వద్ద నుంచి వచ్చినవే. రాందేవ్ ఓ వ్యాపారవేత్తగా ఎప్పుడూ ఆలోచించరు. పర్యావరణం, ప్రకృతి గురించి ఆలోచిస్తుంటారు. ఈ 150 ఎకరాలను వాణిజ్యంగానూ వాడుకోవచ్చు. కానీ ఆయన ఈ 25 ఏళ్లుగా రకరకాల మొక్కల్ని, వివిధ దేశాల నుంచి కొత్త జాతి మొక్కల్ని ఇక్కడకు తీసుకొచ్చి ఈ పార్కుని నిర్మించారు. ఈ రకంగా రాం దేవ్ ఓ మంచి ఆర్టిస్ట్ అని చెప్పుకోవచ్చు. ఈ ఎక్స్‌పీరియం పార్కుని చూసి నేను, గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు షాక్ అయ్యాం. ఇంత అద్భుతంగా ఉన్న ఈ పార్కుని చూసి షూటింగ్‌కు ఇస్తారా? అని రాందేవ్‌ను అడిగాను. ఫస్ట్ షూటింగ్ చేసేది నా సినిమానే అయితే ఇస్తామని అన్నారు. కానీ ఈ ఎండలో నేను ఇక్కడ హీరోయిన్‌తో స్టెప్పులు వేయడం అంటే కాస్త కష్టమే. వర్షాకాలం తరువాత ఇక్కడ మరింత పచ్చదనం వస్తుంది. ఆ టైంలో షూటింగ్ చేస్తే అద్భుతంగా ఉంటుంది. వెడ్డింగ్, రిసెప్షన్, ఇతర కార్యక్రమాలకు ఈ చోటు అనువైనదిగా ఉంటుంది. దేశవిదేశాల్లో ఉండే ఎన్నో అరుదైన జాతి మొక్కల్ని ఒక చోటకు చేర్చి ఇంత అద్భుతమైన పార్కుని రాం దేవ్ నిర్మించారు. ఇలాంటి మహోత్తర కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి గారు రావడం అభినందనీయం. ఆయన ఎంత బిజీగా ఉన్నా కూడా ఇలాంటి ప్రకృతి, పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలకు రావడం ఆనందంగా ఉంది" అని చిరంజీవి వివరించారు. ఇలాంటి ప్రదేశానికి ప్రభుత్వం నుంచి కూడా సహకారం ఉండాలన్నారు. ఈ పార్క్ మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అండర్-19 మహిళల వరల్డ్ కప్ : తెలుగుమ్మాయి త్రిష వరల్డ్ రికార్డ్

న్యూఢిల్లీ : మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో జరుగుతున్న అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్ లో టీమిండియా జోరు కొనసాగుతోంది. స్కాట్లాండ్ తో మ్యాచ్ లో టీమిండియా 20 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష మెరుపు సెంచరీతో వరల్డ్ రికార్డు సృష్టించింది. త్రిష టీ20 అండర్-19 వరల్డ్ కప్ చరిత్రలోనే తొలి సెంచరీ సాధించిన బ్యాటర్ గా నిలిచింది. తెలంగాణలోని భద్రాచలంకు చెందిన త్రిష నేటి మ్యాచ్ లో 53 బంతుల్లో సెంచరీ సాధించింది. త్రిష మొత్తం 59 బంతులు ఎదుర్కొని 13 ఫోర్లు, 4 సిక్సులతో అజేయంగా 110 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో త్రిష ఓపెనర్ గా బరిలో దిగింది. మరో ఓపెనర్ కమలిని 42 బంతుల్లో 9 ఫోర్లతో 51 పరుగులు చేసింది. ఈ టోర్నీలో టీమిండియా అమ్మాయిలు ఇప్పటికే సెమీస్ చేరుకున్నారు. ఇవాళ స్కాట్లాండ్ తో జరుగుతున్న మ్యాచ్ సూపర్ సిక్స్ దశలో చివరిది. 209 పరుగుల లక్ష్యఛేదనలో స్కాట్లాండ్ విలవిల్లాడుతోంది. 10 ఓవర్లు ముగిసేసరికి 7 వికెట్లు చేజార్చుకుని 43 పరుగులు చేసింది. భారత బౌలర్లలో ఆయుషి శుక్లా 3, వైష్ణవి శర్మ 3 వికెట్లు తీశారు.

## అక్రమ వలసదారులపై 'ఏది సరైనదో' ప్రధాని మోడీ అదే చేస్తారు

మొదటి పేజి తరువాయి

ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉందని కూడా ఆయన ప్రకటించారు. విడిగా ఉభయ అధినేతల మధ్య ఫోన్ కాల్ గురించిన ఒక నివేదికను వైట్ హౌస్ చదువుతూ, మోడీతో ట్రంప్ 'ఉత్పాదక' ఫోన్ కాల్ చేశారని, భారత్, యుఎస్ మధ్య 'న్యాయమైన' ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు, ప్రగాఢ సహకారం దిశగా సాగాలని ట్రంప్ కోరారని తెలియజేసింది. సోమవారం ఫ్లోరిడా రిట్రీట్‌లో హౌస్ రిపబ్లికన్లతో అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, అమెరికాకు 'హాని కలిగించే' దేశాలపై యుఎస్ టారిఫ్‌లు విధించగలదని చెప్పారు. ఆయన ఈ సందర్భంగా అధిక టారిఫ్ దేశాలుగా చైనా, ఇండియా, బ్రెజిల్‌లను ప్రస్తావించారు. 'మనకు నిజంగా హాని కలిగిస్తున్నారని భావించే బాహ్య దేశాలు, బాహ్య వ్యక్తులపూ మనం టారిఫ్‌లు విధించబోతున్నాం. ఇతరులు ఏమి చేస్తున్నారో చూడండి. చైనా భారీగా టారిఫ్‌లు విధిస్తుంటుంది. భారత్, బ్రెజిల్, అనేక ఇతర దేశాలు కూడా. కనుక మనం అమెరికా ఫస్ట్ అనే విధానాన్ని పాటించబోతున్నందున దానిని ఇక ఎంత మాత్రం జరగనివ్వం' అని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉండగా, తమ ఫోన్ కాల్‌తో ఉభయ అధినేతలు మోడీ యుఎస్ పర్యటన ప్లాన్ల గురించి కూడా చర్చించారని వైట్ హౌస్ ఆ నివేదికలో తెలియజేసింది. ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు 'అక్రమ వలసదారులను తిరిగి తీసుకోవడానికి ఆయన (మోడీ) అంగీకరించారా' అని ట్రంప్‌ను ప్రశ్నించారు. 'ఆయన (మోడీ) ఏది సరైనదో అదే చేస్తారు. మేము చర్చించుకుంటున్నాం' అని ట్రంప్ తెలిపారు. 'నేను ఆయనతో సోమవారం ఉదయం సుదీర్ఘ ఫోన్ కాల్ జరిగింది. ఆయన వచ్చే నెల, బహుభా ఫిబ్రవరిలో వైట్ హౌస్‌కు రానున్నారు. మాకు భారత్‌తో ఎంతో మంచి అనుబంధం ఉంది' అని ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో చెప్పారు. సోమవారం మోడీతో జరిపిన ఫోన్ కాల్‌పై ఒక ప్రశ్నకు అధ్యక్షుడు ఆ విధంగా సమాధానం ఇచ్చారు. ప్రధానితో ఫోన్ కాల్ వివరాల గురించి విలేకరులు ప్రశ్నించినప్పుడు 'మోడీతో ఫోన్ కాల్‌లో) ప్రతిదీ ప్రస్తావనకు వచ్చింది' అని ట్రంప్ సమాధానం ఇచ్చారు. ట్రంప్ 2.0 సమయంలో యుఎస్‌కు ప్రధాని మోడీ తొలి పర్యటన ఆ ఫోన్ కాల్‌లో ఖరారైంది. అధ్యక్షుడుగా ట్రంప్ చివరి విదేశీ పర్యటన ఆయన మొదటి హయాంలో భారత్‌లో జరిగింది.

## రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని డీజీపీ ద్వారకా తిరుమలరావు చెప్పారు. వీటిని అరికట్టడానికి జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ఆయన శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ ను నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ పెట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించి తద్వారా నేరస్థుల బారిన పడకుండా జాగ్రత్తపడేలా చూస్తున్నామని వివరించారు. ఇటీవల చిన్నపిల్లలపై, వృద్ధులపై లైంగిక దాడులు పెరుగుతున్నాయని, ఇది సభ్య సమాజం సిగ్గుపడాల్సిన విషయమని డీజీపీ అన్నారు.

గంజాయి నివారణకు ఈగల్..

రాష్ట్రంలో గంజాయి ఎక్కడ పట్టుబడినా మూలాలు మాత్రం ఉత్తరాంధ్రలోనే ఉంటున్నాయని డీజీపీ చెప్పారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ సంస్థను ఏర్పాటుచేసి ఎక్కడికక్కడ నియంత్రిస్తున్నట్లు వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై పోలీసులు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా గంజాయి నిర్మూలన కోసం క్యాబినెట్ మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసిందని డీజీపీ గుర్తుచేశారు.

నేరాల కట్టడికి సీసీ కెమెరాలు..

టెక్నాలజీ సాయంతో నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని డీజీపీ తెలిపారు. ఎక్కడ ఎలాంటి నేరం జరిగినా ఏదో ఒక కెమెరాలో రికార్డయ్యేలా సీసీ కెమెరాలను అమర్చుతున్నామని చెప్పారు. మార్చి 1 నాటికి మొత్తం లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకుని ఆ దిశగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం దాతలు, ప్రజల సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు.

## రెండు విడుతలుగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు.. 31న ప్రసంగించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ

మొదటి పేజి తరువాయి



అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం తర్వాత అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు జనవరి 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు ప్రతిపక్ష నాయకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో పార్లమెంట్ ప్రతిష్ట దెబ్బతిందని.. ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నాయకులు, ఇతర ఎంపీలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతో పాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈ సారి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బడ్జెట్‌ను ప్రవేశపెడుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సారి బడ్జెట్ బాగుటుందని అందరూ ఆశిస్తున్నారని తెలిపారు.

## ఆ సంస్థలతో ఒప్పందం.. దావోస్ పర్యటనపై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది మా ప్రభుత్వం సాధించిన కీలక విజయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా కొందరు కుట్రలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. దావోస్ పర్యటనతో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టేలా మన రాష్ట్రం ఆకర్షించగలిగిందని చెప్పుకొచ్చారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని హితవు పలికారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు చేసి అన్ని రకాలుగా ఆ సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు. మనందరం కలిసి కష్టపడితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సింగపూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐటీఈ సంస్థతో కూడా ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. ఇది భవిష్యత్‌లో మన సాంకేతికను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

పైశాచిక ఆనందం పొందారు..

"విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది మా ప్రయత్నం. వాళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు. మేం విఫలమైతే పైశాచిక ఆనందం పొందాలని కొందరు చూశారు. ఇతర రాష్ట్రాల కంటే గొప్పగా పెట్టుబడులు సాధించాం. అసూయతోనే మమ్మల్ని అభినందించడం లేదు. భారీ పెట్టుబడులు తేవడం చూసి కొందరికి కడుపుమంటగా ఉంది. ప్రతిపక్షంలో ఓ నేత అటెన్షన్ డిజార్డర్‌తో బాధపడుతున్నారు. చాలా సంస్థలు మన పెవిలియన్‌కు వచ్చి ఒప్పందాలు చేసుకున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ఈస్థాయిలో పెట్టుబడులు రాలేదనే అక్కసుతో ఉన్నారు. ఎనర్జీ పాలసీతోనే తెలంగాణలో పెట్టుబడులు పెరిగాయి. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్లాం. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబుడులపై ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణలో పెట్టుబడులపై కొందరు దుష్ప్రచారం చేశారు. కానీ ఇన్వెస్టర్లు మాపై పూర్తి విశ్వాసం ఉంచారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులతో... వ్యాపారవేత్తలు ముందుకు వచ్చారు. తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ కోసం సింగపూర్ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఇదో అద్భుత పరిణామం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణకు భారీగా పెట్టుబడులు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

దావోస్ పర్యటనలో గతేడాది కంటే నాలుగు రేట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రజలు, యువతకు మేలు చేయాలనేదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఎన్ని విమర్శలు చేసినా సలహా లాగే తీసుకున్నామన్నారు. సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని నిర్ణయించామని అన్నారు. సాంకేతిక నైపుణ్యం, విద్యార్థుల బదిలీ బరిగేలా ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. రూ.450 కోట్లతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు క్యాపిటలాండ్ ముందుకు వచ్చిందని చెప్పుకొచ్చారు. స్విట్జర్లాండ్‌కు చెందిన %ఖదీూ%, మల్టీవాక్ గ్రూప్‌తో ఒప్పందాలు చేసుకున్నామని వివరించారు. దావోస్ పర్యటనలో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని ఉద్ఘాటించారు. వన్ ట్రిలియన్ ఎకానమీ దిశగా అడుగుపడిందని చెప్పారు. మూసీ పునరుజ్జీవం, యువతకు ఉపాధిపై దృష్టిపెట్టామని తెలిపారు. మూసీని ప్రక్షాళన చేసి ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందిస్తామన్నారు. హైదరాబాద్ అంటేనే .. బిజినెస్ అనే బ్రాండ్ ఏర్పడిందని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మారుస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## తులసిబాబుకు టీడీపీకి సంబంధం లేదన్న పల్లా ప్రకటన సంతోషం కలిగించింది

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడిగా ఉన్న కామేపల్లి తులసిబాబు గుడివాడ టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అనుచరుడిగా సమాంతర కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు ఆరోపణలు రావడం తెలిసిందే. ఈ వ్యవహారంపై స్పందించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వివరణ ఇచ్చారు. కామేపల్లి తులసిబాబుకు టీడీపీతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పార్టీలో తులసిబాబుకు ఎలాంటి పదవులు లేవని అన్నారు. పల్లా వివరణ నేపథ్యంలో, రఘురామకృష్ణరాజు మీడియాతో మాట్లాడారు. పల్లా శ్రీనివాసరావు ప్రకటనను స్వాగతిస్తున్నానని తెలిపారు. ఇక నుంచి గుడివాడలో జై తులసిబాబు అనే నినాదాలు, బ్యానర్లు ఉండవు, ఉండకూడదు అని అన్నారు. పల్లా ప్రకటనతో గుడివాడ ప్రజలు నిజమైన దీపావళి వచ్చినట్టు భావిస్తున్నారని రఘురామ వ్యాఖ్యానించారు. పల్లా ప్రకటన వెలువడిన గంటలోనే నాకు గుడివాడ నుంచి పెద్ద సంఖ్యలో ఫోన్లు వచ్చాయి అని వెల్లడించారు. తులసిబాబుకు టీడీపీతో సంబంధం లేదన్న విషయం తెలియడంతో ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ విషయంలో పార్టీ త్వరితగతిన స్పందించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని రఘురామ పేర్కొన్నారు.

## ప్రపంచంలో ప్రజాశక్తి కంటే గొప్పదేదీ లేదని రుజువు చేసిన గడ్డ నల్లగొండ : కేటీఆర్

మొదటి పేజి తరువాయి

అది రుజువు చేసిన గడ్డ ఈ పోరాటాల గడ్డ నల్లగొండ అని నేను గుర్తు చేస్తున్నా. ఇయ్యాల అధికారంలోకి వచ్చినోళ్లు చక్రవర్తులు, రారాజుల లెక్క విర్రవీగుతున్నరు. వాళ్ల గురించి కాదు నేను చెబుతున్నది. ఆనాడు 'బండెనక బండి గట్టి.. పదహారు బండ్లుగట్టి ఏ బండ్లే పోతవ్ కొడుకో నైజాము సర్కరోడా' అని అప్పటి నియంతను నిలదీసిన గడ్డ నల్లగొండ. అప్పటి పోరాట వీరులను గురించి నేను మాట్లాడుతున్న. పోరాటానికి స్ఫూర్తి అయిన నల్లగొండ గడ్డకు వందనం. రైతు ధర్నాకు విచ్చేసిన ప్రతి నల్లగొండ రైతు బిడ్డకు శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా' అని కేటీఆర్ అన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. 'సోదరుడు రసమయి బాలకిషన్ ఇక్కడికి వచ్చేటప్పుడు ఓ మాట చెప్పిండు. అన్న ఒక మాట నువు నల్లగొండల తప్పకుండా యాది జెయ్యాలె అన్నడు. ఒకనాడు కేసీఆర్ స్వయంగా పాట రాసిండు. 'పక్కన కృష్ణమ్మ ఉన్న ఫలితమేమి లేకపాయె.. పాలమూరు, నల్లగొండ పంటలన్ని ఎండిపాయె' అంటూ నల్లగొండ దుస్థితి గురించి జలసాధన ఉద్యమ సమయంలో పాట రాసిన సంగతి గుర్తుచేసిండు. ఇంతలో నల్లగొండ ఫ్లోరైడ్ దుస్థితి గురించి కూడా కేసీఆర్ పాట రాసిన విషయాన్ని నిరంజన్ రెడ్డి గుర్తుచేసింద్రు. 'సూడు సూడు నల్లగొండ.. గుండె నిండా ఫ్లోరైడ్ బండ' అంటూ పాట రాసిన సంగతి గుర్తుకు తెచ్చింద్రు' అని కేటీఆర్ వెల్లడించారు.

## ప్రపంచస్థాయి ఎక్స్‌పీరియం పార్క్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్...

మొదటి పేజి తరువాయి

ఏకంగా 150 ఎకరాల్లో ఈ పార్క్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న 25 వేల జాతుల మొక్కలు, వృక్షాలు ఉన్నాయి. అలాగే రూ. 1 లక్ష నుంచి రూ. 3.5 కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలను కూడా అందుబాటులో ఉంచారు. ఇప్పటికే పలు వృక్షాలను సినీ, రాజకీయ, క్రీడా, వ్యాపార ప్రముఖులు కొనుగోలు చేశారు. రూ. 150 కోట్ల విలువైన మొక్కలు, చెట్లు, వృక్షాలు కలిగిన ఏకైక పర్యాటక ప్రాంతం ఈ ఎక్స్‌పీరియం పార్క్. దీని కోసం రాందేవ్‌రావ్ ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఈ పార్క్‌ను ఏర్పాటు చేశారు. ఏకంగా 1500 మంది కూర్చునేలా యాంఫీ థియేటర్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... "ఎకో టూరిజంపై ఇటీవలే అసెంబ్లీలో చర్చించాం. పర్యాటక పాలసీ తీసుకొచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సాహిస్తాం. అటవీ ప్రాంతాల సందర్శన కోసం మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఆలయాల దర్శనాల కోసం తమిళనాడుతో పాటు ఇతర ప్రాంతాలకు వెళుతున్నాం. అన్ని సహజ వనరులు ఉన్న తెలంగాణపై గత ప్రభుత్వాలు దృష్టి సారించలేదు" అని అన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక వైభవం నాగోబా జాతర

మొదటి పేజి తరువాయి

ఈ ఆదివాసీ సంబురం తెలంగాణ సాంస్కృతిక వైభవమని పేర్కొన్నారు. దేశంలో రెండో అతిపెద్ద ఆదివాసీ వేడుకలో ఆధ్యాత్మక వెలుగులు నింపే ఆదిశేషువు కరుణాకటాక్షాలు అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. గోండుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన నాగోబా జాతరను ఆదివాసీ, గిరిజనులు ఘనంగా జరుపుకుంటారు. ఈ జాతరకు తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలను పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. దీంతో ప్రభుత్వం సుమారు 600 మంది పోలీసులు, 100 సీసీ కెమెరాలతో పటిష్ట భద్రత ఏర్పాటు చేసింది. ప్రతి సంవత్సరం పుష్య అమావాస్య సందర్భంగా గిరిజనుల ఇలవేల్పు నాగోబా మహాపూజ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందుకోసం మెస్రం వంశీయులు నెల రోజుల ముందు నుండే ఏర్పాట్లు చేపడతారు. కాలినడకన సుమారు 250 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి తీసుకువచ్చిన పవిత్ర గోదావరి జలాలలో నాగోబాకు అభిషేకం, మహాపూజ చేయడంతో ఈ ఇక్కడ జాతర మహోత్సవం ప్రారంభమవుతుంది. ఇప్పటికే నాగోబా అభిషేకానికి కావాల్సిన పవిత్ర గంగా జలాలను తీసుకొని కేస్లాపూర్ కు వచ్చిన మెస్రం వంశీయులు ఆలయ సమీపంలోని మర్రి చెట్టు వద్ద విడిది చేసి ఉన్నారు. మంగళవారం రాత్రి అక్కడి నుండి గిరిజన సంప్రదాయ దుస్తుల్లో వాయిద్యాలతో ఆలయానికి చేరుకుంటారు. అనంతరం మెస్రం వంశీయులు, కట్టోడాలు ఆలయాన్ని శుద్ధి చేస్తారు. ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా సిరికొండలో తయారు చేయించిన కుండలను మాత్రమే గిరిజనులు ఇక్కడ పూజలకు వినియోగించడం ఆనవాయితీగా వస్తుంది.

## గద్దర్‌కు ఏ హోదాలో అవార్డ్ ఇవ్వాలి? రేపు ఉగ్రవాదులకూ ఇవ్వమంటారా?




న్యూఢిల్లీ : గద్దర్‌కు పద్మ అవార్డ్ ఇవ్వాలన్న తెలంగాణ కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గద్దర్‌కు ఏ హోదాలో పద్మ అవార్డ్ ఇవ్వాలి? కాంగ్రెస్ వాళ్లు రేపు ఉగ్రవాదులకు కూడా అవార్డు ఇవ్వమంటారేమో? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని విశ్వసించని వ్యక్తికి పద్మ అవార్డు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ... బీజేపీ కార్యకర్తలు నిత్యం నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనలు చేస్తారని, కానీ గద్దర్ మాత్రం నక్సలైట్లతో కలిసి ఎంతోమందిని హత్య చేయించారని ఆరోపించారు. గద్దర్‌ను ఎల్‌టీటీఈ ప్రభాకరన్, నయింతో పోల్చారు. ఎంతోమంది పోలీసులను చంపిన కేసులో... కోర్టులకు కూడా తిరగలేనని గద్దర్ రాష్ట్రపతికి లేఖ కూడా రాశారని గుర్తు చేశారు. గద్దర్ కూతురు వెన్నెల ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు కాబట్టి ఆయనకు పద్మ పురస్కారం ఇవ్వాలా? అని రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. రాజీవ్ గాంధీని హత్య చేసిన వారికి కూడా పద్మ పురస్కారం ఇవ్వమంటారా? అని ప్రశ్నించారు. గద్దర్‌కు ఎల్‌టీటీఈ తీవ్రవాదులకు తేడా ఏమిటో చెప్పాలన్నారు. మాజీ మావోయిస్ట్, రాజ్యాంగ వ్యతిరేకి అయిన గద్దర్‌కు ఏ హోదాలో అవార్డు ఇవ్వాలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు పద్మ అవార్డుల గురించి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియ గురించి తెలియని వాళ్లే రేవంత్ రెడ్డికి సలహా ఇస్తున్నట్లుగా ఉందన్నారు.

## క్యూబ్స్ లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులు: సీఎం చంద్రబాబు

నామినేటెడ్ పదవులకు సిఫారసులు చేయాలని నేతలకు స్పష్టమైన సూచన చేశారు. క్యూబ్స్ అంటే క్లస్టర్ ), యూనిట్ , బూత్ , సెక్షన్ అని వివరించారు. వీటిలో సభ్యులుగా ఉన్నవారికే ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించిన అంశాలు

ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి... కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి.–చరిత్రలో తిరుగులేని విజయాన్ని అందించిన ప్రజలు, కార్యకర్తల ఆశలు తీర్చేందుకు, ఆకాంక్షల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలి.–2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలి. ప్రభుత్వంపెట్టిన కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వద్దకు తీసుకువెళ్లాలి.–ప్రభుత్వ పని తీరును నిరంతరం పర్యవేక్షించుకుంటూ, మెరుగుపరుచుకుంటూ పనిచేయాలి.–7 నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టాం... ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలి.––ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తాం... ఈ విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టండి.– గత 5 ఏళ్లు కార్యకర్తలు తిరుగులేని పోరాటం చేశారు... వారి కష్టం ఫలితమే మొన్నటి ఎన్నికల విజయం.– కార్యకర్తలను ఎప్పుడూ గౌరవించుకోవాలి... ఎన్నికలు అయిపోయాయి నేను ఎమ్మెల్యే, ఎంపీ అయిపోయాను అని ఎవరూ భావించవద్దు. – కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తాం. – వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలి.– వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యూబ్స్ –క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్) విభాగాల్లో సభ్యులుగా ఉండాలి. – పదవులు పొందే ప్రతి ఒక్కళ్లు పార్టీ స్ట్రక్చర్ అయిన క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్‌లో ఉండాలి. అలాంటి వారినే పదవుల కోసం నాయకులు సిఫారసు చేయాలి – ఏ స్థాయి వారు అయినా క్యూబ్స్‌లో మెంబర్‌గా ఉండాలి. – 214 మార్కెట్ కమిటీలు ఉన్నాయి... 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయి. రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తాం– జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు పూర్తి చేస్తాం.–



పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తాం... దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయి.,– మెంబర్ షిప్ బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తాం.,– మంత్రులు జిల్లాల్లో ఎమ్మెల్యేలతో కూర్చుని పార్టీ అంశాలపై చర్చించాలి... సమస్యలు పరిష్కరించాలి.,– నరేగా పెండింగ్ బిల్లులు చెల్లించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు పనిచేయాలి.,– ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే... ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలి.,– మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే. ౖ ప్రజల్లో సంతృప్తి ఉండాలి... భవిష్యత్‌పై నమ్మకం, భరోసా కలగాలి... ఇదే కూటమి ప్రభుత్వ విధానం.,– ఇప్పుడు ప్రజలకు ఏం చేస్తాం... భవిష్యత్ లో ఏం ఇస్తాం అనేది ప్రజలకు పార్టీ నేతలు వివరించాలి.,– పథకాలన్నీ ఇస్తాం... వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టండి.– ఇప్పటికే వ్యవస్థలను గాడిలో పెట్టాం... రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తాం.

## పట్టణ ప్రాంతల లోనూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ను అమలు చేయాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణ ప్రాంతాల్లోనూ అమలు చేయాలని మంగళవారం తెలంగాణా వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ డిమాండ్ చేశారు. తాసిల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు అజయ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 6.గ్యారంటీలల్లోభూమి లేని పేదలకు ఏడాదికి 12000.నగదు ఇష్టమన్నా హామీ అమలులో కోర్రి లు పెట్టి పతకం అమలులో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. 2023-24.ఆర్థిక సంవత్సరం లొ జాబ్ కార్డ్ ఉండి 20.రోజులపని చేయాలనే నిబంధన ను ఎత్తి వేయాలని. పల్లె లకు మాత్రమే పరిమితం కాకుండా పట్టణల్లోను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని రవికుమార్ కు మెమో రండం ఇవ్వటం జరిగింది. ప్రజా పాలన లొ అన్ని సంక్షేమ పతకాలకు ఒకే అప్లికేషన్ అని తీరా. మళ్లీ ప్రతి పతకం కు కొత్త గా దరఖాస్తులు ఏమిటని విమర్శించారు. పల్లె పట్టణాలు అనే తేడా లేకుండా ఆంక్షలు ఎత్తి వేసి అన్ని ప్రాంత ల్లోను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలనీ డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లొ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి. వెంకటేష్. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు. ఎస్ ఈ శ్యామ్ సుందర్ రవి మహేందర్ అంజి వెంకటేష్ మన్యం రాములు జానీ రాము శ్రీను అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ నర్సింగ్ అధికారి సుద్దాల సుజాత కు సన్మానం



మెట్‌పల్లి, జనవరి 28 జనం రిపోర్టర్ : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సుద్దాల సుజాత కి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ నర్సింగ్ అధికారిగా ప్రశంస పత్రం ప్రధానం చేయగా నేడు జగ్గాసాగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య అధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి మరియు గ్రామస్తులు ఆద్వర్యంలో శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పుల్ల జగన్ గౌడ్, డాకురి వెంకటేష్, గొల్లపల్లి రాజెంధర్, కొమ్ము రవింధర్, దబ్బ గంగారెడ్డి, బొమ్మెన రఘుపతి, ఆరోగ్య కేంద్ర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పై బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించిన మాలల ఐక్యవేదిక



వనపర్తి (జిల్లా ప్రతినిధి) (జనం రిపోర్టర్ ): ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గా పేరుగాంచిన గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు వనపర్తి జిల్లా మాలల ఐక్యవేదిక అధ్యక్షులు మాదారి భోజరాజు అన్నారు. గద్దర్ ప్రజానీకానికి చేసిన సేవలు వెలకట్టలేనివని ఆయన ఏ ఒక్కరి పక్షంలో లేకుండా అన్ని కులాలకు సంబంధించి అన్ని పార్టీలకు సంబంధించి ఆయన ఒక ప్రజా గాయకుడిగా పేరుందిన వ్యక్తి, గద్దర్ అనే పేరు మీదనే అవార్డులను ప్రదానం చేస్తున్న విషయం అందరికీ తెలిసినదే అలాంటి ఆయనకు పద్మశ్రీ అవార్డు ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదో అందరూ ఆలోచించాలి, గద్దర్ అంటే ఫ్లవర్ కాదు గద్దర్ అంటే ఫైర్, అలాంటి ఆయనపై బండి సంజయ్ గారు చేసిన కామెంట్స్ కరెక్ట్ కాదని దానిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తపరుస్తున్నాం, ఇలాగే మునుముందు బండి సంజయ్ గారు గద్దర్ పేరు గాని ప్రజాదాయకులు ఎవరిమీదైనా గాని ఇలాంటి వాక్యాలు చేస్తే క్షమించేది లేదని మరొక్కసారి ఇది పునరావృతం కాకుండా ఉండాలని, బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాలని హెచ్చరిస్తున్నామని అన్నారు.

## కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం కౌలు చట్టం అమలు చేయాలి



పెదకాకాని(జనం రిపోర్టర్ ):కౌలురైతుల రక్షణ, సంక్షేమం కోసం తక్షణమే సమగ్రమైన కౌలుచట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు పెదకాకాని ఏఐటియుసి ఆఫీసులో విలేకరుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా పి.జమలయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కౌలురైతులను అదుకునేందకు సమగ్రమైన నూతన కౌలురైతు చట్టాన్ని తీసుకొచ్చి అన్ని రకాలుగా కౌలు రైతులను ఆదుకుంటామని వాగ్దానం చేసి ఆచరణలో రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంటలు పండించే రైతులకు పెట్టుబడి సాయం పథకం కింద ప్రతి కుటుంబానికి 20 వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేయడంతో పాటు కౌలు రైతులను ఆదుకుంటామని గుంటూరు,ఏలూరు, అమలాపురం, కర్నూలు, చిత్తూరు, రాజమండ్రి, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో కౌలు రైతుల చట్టం తీసుకొస్తున్నామని సదస్సులు పెట్టి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు పూర్తి అవుతున్న కౌలురైతు చట్టం గురించి ప్రస్తావించకపోవడం బాధాకరమని కౌలురైతులను మోసగించడం సరైంది కాదన్నారు. కౌలురైతులకు చట్టం లేకపోవడం వల్ల గుర్తింపు కార్డులు పొందలేక పోతున్నారన్నారు. కార్డు లేకపోవటం వల్ల ఈ క్రాప్ బుకింగ్ చేసుకోలేకపోతున్నారని, దీంతో రైతులు పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలల్లో అమ్ముకోవడానికి అవకాశం లేకుండా పోయి నష్టపోతున్నారన్నారు వరికి క్వింటాకు రూ.500లు బోనస్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రక్కనున్న కర్ణాటక ప్రభుత్వం క్వింటాకు కందులకు రూ.450 రూపాయల బోనస్ ఇచ్చి ఆదుకుంటుందని మన రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న మార్క్ ఫెడ్ దగ్గర డబ్బులు లేవని కొనుగోలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు 280 మంది రైతాంగం ఆత్మహత్య చేసుకుంటే ఇందులో 90% కౌలు రైతులే ఉన్నారన్నారు, అనంతపురం, కర్నూలు గుంటూరు జిల్లాల్లో ఈ ఆత్మహత్యలు చేసుకున్నారని ఒక్క కుటంబానికి కూడా నష్ట పరిహారం చెల్లించాలేదన్నారు. ఒకవైపు కరువు రెండో వైపు వరదలు, తుఫాను వల్ల 10లక్షల ఎకరాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతినినష్టపోయారని కాని వాళ్ళను ఆదుకునే విషయంలో ప్రభుత్వం విఫలమైందనన్నారు. కౌలు చట్టం లేకపోవడం వల్ల వ్యవసాయ, ఉద్యాన శాఖలు అమలుపరిచే పథకాలు ఏ ఒక్కటి కూడా పొందలేకపోతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కౌలురైతులను ఆదుకునేందుకు సమగ్రమైన కౌలు చట్టం తీసుకురావాలన్నారు.భూ యజమాని ప్రమేయం లేకుండా కౌలుగుర్తింపు కార్డు జారీ చేయాలని, ప్రతికౌలురైతులకు హామీలేని పంట రుణాలు అందించాలని . వచ్చే బడ్జెట్ సమావేశాల్లో నైనా కౌలురైతుల సమస్యలను చర్చించి వాళ్ళ ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల సమస్యల పరిష్కారం కొరకు ఫిబ్రవరి 2న గుంటూరులోని కొత్తపేటలోగల మల్లయ్య లింగం భవన్ సిపిఐ కార్యాలయంలో కౌలురైతుల సంఘం కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నామని, ఆ సమావేశంలో కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి ఉద్యమాన్ని ఉదృతం చేయడానికి ప్రణాలికలను రూపకల్పన చేయబోతున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి గారు మాట్లాడుతూ గుంటూరు ఛానల్ ప్రకాశం బ్యారేజీ నుండి గారపాడు వరకు 47 కిలోమీటర్లు పొడవునా పూడిక తీయక పోవడం తాగునీరు, సాగునీరు అందకపోవటంతో మూడు నియోజకవర్గాల ప్రజలు, రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పూడిక తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ గుంటూరు ఛానల్ కు చుట్టుపక్కల ప్రాంతాల నుండి మురుగునీరు ప్రవేశించి నీరు కలుషితం అవుతుందని దీని వల్ల పంటలు దెబ్బతింటున్నాయని,ఈ మురుగనీరుని ఎక్కడికి అక్కడే గుంటూరు ఛానల్ లో కలవకుండా ప్రత్యేక డ్రైనేజీలు నిర్మాణం చేపట్టాలని కోరారు. పెద్దపూడి నుండి సలపాడు వరకు హై లెవెల్ ఛానల్ ను సంపూర్ణంగా నిర్మాణం పూర్తి చేయటానికి కావలసిన నిధులను వెచ్చించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కంజుల విఠల్ రెడ్డి ఏఐటియుసి జిల్లా నాయకులు పుప్పాల సత్యనారాయణ బుజ్జి తదితరులు పాల్గొన్నారు

## ఎన్ సీసీ కేడెట్స్ అభి నందన



రేపల్లె (జనం రిపోర్టర్ ):స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రేపల్లె ఎన్ సీ సీ విభాగం తరుపున ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర గణతంత్ర దినోత్సవ కావాతులో పాల్గొనిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.సీ. రవి చంద్ర కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందిన సభలో ఎన్ సి సీ కేర్ టేకర్ కే. బాలాగురవయ్య, మాట్లాడుతూ తృతీయ సంవత్సర బిఎస్సీ విద్యార్థిని ఎమ్ సుప్రియ, ద్వితీయ సంవత్సర బిఏ విద్యార్థిని పి. గాయత్రీ, ద్వితీయ సంవత్సర బీకామ్ విద్యార్థి బి నాగరాజు రిపబ్లిక్ డే కి సంబందించిన వివిధ అంశాలలో తర్ఫీదు పొంది శిక్షణా నిమిత్తం విజయవాడ పరేడ్ గ్రౌండ్ కి వెళ్లి తదుపరి, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 22 ఆంధ్రా బెటాలియన్ పిఐ స్టాఫ్, రామ్ రాజు, అనంత సింగ్ పాల్గొన్నారు...

## మద్యం షాపులకు టెండర్లు ఆహ్వానం



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు మద్యం షాపులకు సంబంధించి కల్లు గీత కులాలకు 10% రిజర్వేషన్ కేటాయించి మద్యం షాపులకు టెండర్లు ఆహ్వానించడమైనది.నగరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నగరం మండలంలో సబ్ కాస్ట్ గౌడ్‌కులస్తులకు ఒక షాప్ కేటాయించడమైనది.ఈ షాపు కు టెండర్ వేయుటకు బాపట్ల జిల్లాకు చెందిన ఏ గౌడ్( కులస్తులు అయిన అర్హులు షాపుకు టెండర్ వేయుటకు చివరి తేదీ 05-02-2025 సాయంత్రం 5:00 గంటల వరకు దరఖాస్తులు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ లో స్వీకరించబబడును. ఆన్లైన్ సదుపాయం కొరకు ఉపయోగించండి.మరియు ఆఫ్లైన్ సదుపాయం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ నగరం కార్యాలయం నందు సదుపాయం కలదు.మరియు హైబ్రిడ్ విధానం లో కాని వేయవచ్చు.అప్లికేషన్ నాన్-రిఫండబుల్ ఫీజు 2 లక్షలుగా నిర్ణయించడమైనది.లైసెన్స్ ఫీజు 2024-25 సంవత్సరానికి గాను 21,66,667 లక్షల గాను, 2025-26 సంవత్సరానికి గాను 35,75,000 లక్షలు గాను నిర్ణయించారు .లాటరీ తీయు తేది 07-02-2025,హాల్ ,కలెక్టరేట్ కంపౌండ్ ,బాపట్ల నందు జరుగును. ఆసక్తి గల అభ్యర్థులు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము.

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో పత్తి కృష్ణ గారి సహకారంతో నిరుపేదలకు సరుకులు పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా దివ్యాంగులతో పాటు ఏ ఆధారము లేక తినడానికి తిండి కూడా సరిగా లేని నిరుపేదలను ఆదుకుంటూ వస్తున్నారు ఈ మేము సైతం కార్యక్రమంలో భాగంగా పొదిలి కాలేజీ రోడ్డు బయట ఒక చిన్న టెంట్ వేసుకొని నివసిస్తున్నాడు వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు కి నా అన్న వాళ్లు లేరు వర్షం వస్తే తడవడం తప్ప చిన్న దేరా తప్ప మరి ఆవాసం లేదు ఇతనిని గమనించి నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి సభ్యులు ప్రతినెల సరుకులు అందజేస్తున్న పత్తి కృష్ణ గారికి వీరి గురించి వివరించడం జరిగింది వెంటనే పత్తి కృష్ణ గారు తన వంతు సహాయం అందివ్వడం జరిగింది ఈ సరుకులను ఈరోజు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి సభ్యులు వెంకటేశ్వర్లు కు అందువడం జరిగింది వెంకటేశ్వర్లు మాకు ఉండడానికి ఇల్లు లేక పెన్షన్ రాక చేసుకోవడానికి పని లేక ఆరోగ్యం సహకరించగా చివరికి అడుక్కోవడానికి కూడా శక్తి సరిపోక ఉన్న మాకు ఈ సరుకులు అందివ్వడం సంతోషకరమని ఈ సరుకులు అందించిన దాతలు ఎవరైనా సంతోషంగా ఉండాలని తెలియజేయడం జరిగింది

## అమీనాబాద్ లో పశు ఆరోగ్య వైద్య శిబిరం



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ గ్రామంలో మంగళవారం పశు ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 78 కుటుంబాల పశువుల రైతులు తెల్లజాతి పశువులు 43,నల్లజాతి పశువులు 66,మేకలు,గొర్రెలు 467వాటికి నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందని 269 కోళ్లకు ఆక్సీటెట్రా సైక్లిన్ పౌడర్ సరఫరా చేయడం జరిగిందని అమీనాబాద్ సచివాలయం వెటర్నరీ సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటాలక్ష్మి,సెక్రటరీ నాగేశ్వరావు,ముంగారి నాని,కూటమి నాయకులు గంగిరెడ్ల బుజ్జి,ఎ లక్ష్మణరావు పశు సంవర్ధక శాఖ సహాయకులు,చప్పావీరబాబు,సుబ్బరాజు,రవికుమార్, వెంకటేష్,రమణ, చిన్నయ్య, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జె.సి. లేక ఏ.డి. ఎవరి ఉత్తర్వులు పాటించాలి



**పొదిలి (జనం రిపోర్టర్ ): ప్రకాశంజిల్లాలో జాతీయ దివ్యాంగుల** ఆర్థికాభివృద్ధి సంస్థ (ఎన్.హెచ్.ఎఫ్.డి.సి.,) ద్వారా పొందిన ఋణాల రికవరీ అక్రమ వసూళ్ళలో జాయింటు కలెక్టరు గారి ఉత్తర్వులు పాటించాలా... ప్రకాశంజిల్లా దివ్యాంగుల కార్పోరేషన్, జిల్లా మేనేజర్ జి. అర్చన గారి ఉత్తర్వులు పాటించాలా... శారీరక, ఆర్థికంగా, మానసిక ఆందోళనలకు గురి చేస్తున్న వైనం... విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి......ప్రకాశం జిల్లా దివ్యాంగుల కార్పోరేషన్లో దివ్యాంగులకు మంజూరు చేసిన ఋణాల నెలవారీ ఇ.ఎం.ఐ., వసూళ్ళలో గందరగోళం నెలకొన్నది. జాయింటు కలెక్టరు మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి ఉత్తర్వులను ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మరియు జిల్లా మేనేజర్ అయిన శ్రీమతి గురజాల అర్చన గారు బేఖాతర్ చేస్తున్నారు. ఆయన ఉత్తర్వులకు ప్రత్యామ్నాయంగా మరో ప్రకటన విడుదల చేసింది. దీనితో దివ్యాంగులు జాయింటు కలెక్టర్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి ఉత్తర్వులను పాటించాలా లేదా అసిస్టెంట్ డైరెక్టర్ మరియు జిల్లా మేనేజర్ అయిన శ్రీమతి గురజాల అర్చన గారు విడుదల చేసిన ప్రకటన మేరకు చెల్లించాలో అర్థం కాక అయోమయంకు గురవుతున్నారు. ఒకవేళ జాయింట్ కలెక్టర్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి ఉత్తర్వులను సవరించాల్సి ఉంటే, ఋణ గ్రహీతలకు జాయింటు కలెక్టర్ వారి పేర రివైజ్డ్ ఉత్తర్వులు ఇవ్వాలి. అలా కాకుండా ఒక ప్రకటన విడుదల చేసి చేతులు దులుపుకోవడం ఏ మేరకు సబబు. ప్రతి లబ్దిదారునికి నిర్ణీత ఉత్తర్వులు ఇవ్వాలని, అక్రమంగా వసూలు చేసిన నగదును లబ్దిదారులకు తిరిగి చెల్లించాలని, బాధ్యులైన ఏ.డి., అర్చన గారి మీద మరియు అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న ప్రకాశంజిల్లా దివ్యాంగుల కార్పోరేషన్ అధికారి రామచంద్రరావు గారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు దివ్యాంగులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

తీవ్ర ఆందోళనలో ప్రకాశంజిల్లాలో ఋణాలు పొందిన దివ్యాంగులు:

ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ దివ్యాంగులకు మంజూరు చేసిన ఋణాల నెలవారీ ఇ.ఎం.ఐ., వసూళ్ళలో గందరగోళము నెలకొన్నది. ఋణాల మంజూరులో దివ్యాంగ లబ్దిదారుని వాటాగా చెల్లించిన డబ్బును కూడా 6% వడ్డీతో జాయింటు కలెక్టర్ వారి ఉత్తర్వుల మేరకు వసూలు చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం అని దివ్యాంగులు లబోదిబో మన్నారు. ఒక ఐ.ఏ.ఎస్., అధికారి దివ్యాంగుల నుంచి అక్రమంగా వసూలు చేయమని ఉత్తర్వులు ఇవ్వడం వెనుక గల ఆంతర్యము ఏమిటి. ఆయన పూర్తిగా తెలుసుకున్న తరువాత ఉత్తర్వులు ఇచ్చారా లేక ఏ.డి., అర్చన గారు ఆయనను తప్పుదోవ పట్టించారా. ప్రభుత్వము దివ్యాంగుల సంక్షేమము నిమిత్తము ఋణాలు మంజూరు చేస్తుంటే ప్రకాశంజిల్లా ఏ.డి., అర్చన గారు వికటజీవులైన దివ్యాంగుల నోళ్ళు కొడుతున్నారు. అప్పోసొప్పో తెచ్చి లబ్దిదారుని వాటా చెల్లిస్తే, ఆ వాటాను సైతం తిరిగి వడ్డీతో చెల్లించాలని జిల్లా జాయింటు కలెక్టరు గారు ఉత్తర్వులు ఇవ్వడం దారుణమని దివ్యాంగులు వాపోతున్నారు. దివ్యాంగుల నుంచి అక్రమంగా వసూళ్ళు చేస్తున్నారు. ఈ విషయమై నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి వారు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులకు, ప్రకాశంజిల్లా కలెక్టరు వారికి మరియు పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అక్రమ వసూళ్ళు ఆపాలని, ఒక్కొక్క లబ్దిదారుడు నెలవారీ ఇ.ఎం.ఐ., ఎంత చెల్లించాలని, అక్రమ వసూళ్ళకు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రము అందజేశారు.

ప్రకటన విడుదల చేసిన ఏ.డి.,

గారు పలు ఫిర్యాదుల అనంతరము గతములో జాయింట్ కలెక్టర్ గారి ఉత్తర్వులలో తెలిపిన నెలవారీ ఇ.ఎం.ఐ.,ని సవరించి అంతకంటే తక్కువగా చెల్లించాలని ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో విడుదల చేసిన తేదీ కూడా లేదు. గతములో లబ్దిదారులు ఎక్కువగా చెల్లించిన మొత్తాన్ని లోనుకు జమ చేస్తామని తెలిపియున్నారు. అంటే గతములో అక్రమ వసూలు చేసిన సొమ్ము ఏమైనది... ఆ సొమ్ము ఇప్పటివరకు ఎక్కడ జమ చేశారనే విషయము పలు అనుమానాలకు తావిస్తోంది. పైగా ఇప్పటివరకు దివ్యాంగులను మానసిక, శారీరక, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసిన ఏ.డి., అర్చన గారిపై చట్టపరంగా తీసుకున్న చర్యలు ఏమిటి....

దివ్యాంగుల ఋణాలలో అక్రమంగా వసూలు చేసిన నగదును తిరిగి చెల్లించండి:

ఇప్పటివరకు లబ్దిదారుల నుంచి అక్రమంగా వసూలు చేసిన సొమ్మును తక్షణమే లబ్దిదారులకు తిరిగి చెల్లించాలి ఇప్పటికైనా ప్రతి ఋణ గ్రహీతకు గతములో మాదిరి ప్రతీ నెల వారి ఇ.ఎం.ఐ., చెల్లింపుపై వివరణ ఇస్తూ జాయింటు కలెక్టర్ గారు ఉత్తర్వులు ఇవ్వాలి. ఇప్పటివరకు దివ్యాంగులను మానసికంగా, శారీరకంగానూ, ఆర్థికంగానూ ఇబ్బందులకు గురి చేసిన ఏ.డి., అర్చన గారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి.. బాద్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోని పక్షములో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రకాశంజిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని డిమాండ్ చేస్తున్నాము.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం - 29-జనవరి-2025





## మినుము, పెసర తెగుళ్ళపై వ్యవసాయ అధికారుల సూచనలు.

పొన్నూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం లోని కొండముది, వడ్డీముక్కల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో దేగల వెంకటరామయ్య పొల్గొని మినుము, పెసర పంటలలో బూడిద తెగులు ఆశించటంతో నివారణకు మైక్ లో బుటానిల్10% డబల్యుపి(ఇండెక్స్) తెగులు మందు 100 నుంచి 120 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వ్యవసాయ సలహాలకు స్థానిక రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు..

## మైనారిటీ హక్కుల నేత అధ్యక్షుడు ఫరూక్ షిబ్లి ని కలిసిన తెదేపా నేత



పొన్నూరు (జనం రిపోర్టర్ ):మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షిబ్లి ని విజయవాడ సమితి కార్యాలయంలో మంగళవారం పొన్నూరు పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సుఖవాసి సుధీర్, పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ జాఫర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుఖవాసి సుధీర్, సయ్యద్ జాఫర్ లను అధ్యక్షుడు ఫరూక్ షిబ్లి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.

## 6వ వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి, పాత్రికేయులకు ఘనంగా సత్కారం




బొల్లారం (జనం రిపోర్టర్ ):బొల్లారం మున్సిపల్ గడిచిన ఐదు సంవత్సరాల తమ పదవి కాల సమయంలో తమ వార్డు అభివృద్ధితో పాటు మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడిన బొల్లారం మున్సిపల్ సిబ్బందికి, పారిశుద్య కార్మికులు, పాత్రికేయులను 6వ వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ ఘనంగా సత్కరించారు. మంగళవారం శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన సత్కార కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందిని ఘనంగా పౌర సత్కారం నిర్వహించారు. తొలుత పారిశుద్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి వారి వారి చిత్రపటాలతో కూడుకున్న జ్ఞాపికలను అందిస్తూ శాలువాతో సత్కరించారు. మున్సిపల్ సిబ్బందికి సైతం ఇదే తరహాలో సత్కరం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ మంగతాయారు మాట్లాడుతూ తమ పదవి కాలంలో పనిచేసిన వారిని గుర్తించుకొని అందరికి సన్మానం




చేయడం అభినందనీయం అని, అదేవిదంగా గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలు చెసి మరిన్ని మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.బొల్లారం మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ నరసింహులు,మేనేజర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ తమతో పాటు సేవలందించిన అందరిని గుర్తించుకొని వారిని సత్కరించడం ద్వారా గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి దంపతులు వారి గొప్ప మనసుని చాటుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాత్రికేయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గుండ్ల సుజాత మహేందర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన తమ పదవి కాల సమయంలో మున్సిపల్ సిబ్బంది, పాత్రికేయులు సహకరించడంతో తమ వార్డు పరిధిలో అభివృద్ధి చేయగలిగామని వారితో పాటు పారిశుద్య కార్మికులు సహాయ సహకారంతో పారిశుద్య లోపం లేకుండా చేయగలిగామని అన్నారు. ఇటీవల మరణించిన పారిశుద్య కార్మికుడు నరసింహ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. తమ కార్యక్రమానికి అతిద్యం ఇచ్చిన శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల వ్యవస్థాపకుడు హరికృష్ణ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ కాలనీ వాసులు, యువకులు, జిఎమ్ఆర్ ఫాలోవర్సు తదితరులు పాల్గొన్నరు.

# నీరు నిధులు నియమాకాల విషయంలో ఎన్టిపిసి యజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలి....

### స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు ప్రాధాన్యత కల్పించాలి.... ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్...





రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి



28.ప్రజాభిప్రాయ సేకరణ ప్రజలతో కలిసి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగ్ ఎన్టీపీసీ టి టి ఎస్ జిల్లా పరిషత్ హైస్కూలు గ్రౌండ్ లో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ..ఎన్టీపీసీ ప్రవహిత ప్రాంతాలు అయినటువంటి కాశి పల్లి ,మాతంగి కాలనీ,ఎలుకలపల్లి , లక్ష్మీపురం, ఎలకలపల్లి గేట్, గుంటూరుపల్లి, కాశిపెల్లి, కుందనపల్లి, మల్లెలపల్లి, రాజాపురం, మేడిపల్లి, అన్నపూర్ణ కాలనీ, చల్లపల్లి, దుర్గా పల్లి, గోలి వాడ, మల్కాపురం, వీర్లపల్లి, రానాపురం, కన్నాల, బాబుల నాయక్ తండ, జంగాలపల్లి, మొదలగు గ్రామాల ప్రజలు ఎన్టీపీసీ వలన అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆయా గ్రామాల ప్రజల శ్రేయస్సు కోసం, వారి ఆరోగ్యం కోసం అదేవిధంగా ఆయా గ్రామాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పన గురించి ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అధికారులకు ఆయా గ్రామాల ప్రజలతో కలిసి తమ అభిప్రాయాలను






వెల్లడించారు.జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ లబ్బర్ స్టాంప్ గా వ్యవహరిస్తుంది.ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిని ఎన్టిపిసి యజమాన్యం విస్మరిస్తుందని అన్నారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు ప్రాధాన్యత కల్పించాలి, కాంట్రాక్ట్ కార్మికుల నియామకాల విషయంలో అవినీతి జరుగుతుంది, కలెక్టర్ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టాలి, నీరు నిధులు నియమాకాల విషయంలో ఎన్టిపిసి యజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు, ఎన్టిపిసి అధికారులు ప్రజల పట్ల మర్యాదగా వివరించాలని లేదంటే ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు అనేసి హెచ్చరించారు, రోడ్లు చెరువులు పట్టణ అభివృద్ధి పనులు సి ఎస్ ఆర్ నిధులు ఖర్చు చేయాలన్నారు. ఎమ్మార్వో కార్యాలయం నుండి కమిషనర్ ఆఫ్ పోలీసు కార్యాలయం వరకు అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలి, ఎమ్మార్వో కార్యాలయం నుండి ఎన్టీపీసీ పి టి ఎస్ మెయిన్ గేట్ వరకు నిరుపయోగంగా ఉన్న 8 హై టెన్షన్ టవర్లును తొలగించాలి,పోలీస్ కమిషనర్ కార్యాలయం,సోలార్ ప్లాంట్ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఒక్క అధునాతన స్టేడియం స్థానిక ప్రజల ఉపయోగార్థం నిర్మించాలి,గోదావరిఖని, గోలివడా సమ్మక్కా జాతర జరిగే అభివృద్ధి చేసి దేవాదాయ శాఖకు అప్పగించాలి., ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ మధ్యలో పెట్రోల్ బాంక్ నిర్మాణం కోసం 100 %వీ శ% 100 ఎం స్థలాన్ని కేటాయించాలి,ఎన్టీపీసీ ప్రస్తుతం ఉన్న ప్లాంట్లలో, రాబోయే ప్లాంట్లలో స్కిల్డ్, సెమి- స్కిల్డ్, అన్- స్కిల్డ్ క్యాటగిరి లలో 100 శాతం స్థానిక నిరుద్యోగ యువతకు మాత్రమే ఉపాధి కల్పించాలి, కాలుష్యం భారిన పడుతున్న మతాంగి కాలనీ ఇళ్లను తరలించి వారికి పునరావాసం కల్పించాలి,కాంట్రాక్టు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అన్ని వసతులతో కూడిన హాస్పిటల్ ను ఏర్పాటు చేసి వైద్య సౌకర్యాలు అందించాలి, కాంట్రాక్టు కార్మికుల, అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు, అలవెన్స్ లు పెంచాలి,360 కోట్ల రూపాయలు ప్రభావిత డివిజన్ల , గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి కొరకు కమ్యూనిటీ హాళ్లు, స్కూల్స్, రోడ్స్, డ్రైనేజీ, నిర్మాణం కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి. సి.ఎస్ ఆర్ నిధులు కేవలము రామగుండం నియోజకవర్గంలో మాత్రమే ఖర్చు చేయాలి,రామగుండం అష్ పౌండ్ చెరువు పునరుద్ధరణ చేపట్టాలి,ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి మార్కెట్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో 100 షాప్ ల నిర్మాణం చేపట్టాలి.పైన పేర్కొన్న ప్రధాన డిమాండ్లను పరిశీలించి రామగుండం నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎన్టీపీసీ సంస్థ రామగుండం అభివృద్ధికి అండగా ఉండాలని , ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాల ప్రజల, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజా అభిప్రాయ సేకరణ జరుగుతున్న ప్రదేశం వద్దకు వెళ్లి తమ అభిప్రాయాలను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్,ఎన్టీపీసీ ప్రభావిత ప్రజలు, మేయర్ అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్టీపీసీ లో ప్రజాభిప్రాయ సేకరణ...

### తెలంగాణ ప్రాజెక్టులో మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 4000 మెగావాట్లకు ప్రతిపాదన....





రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 28.ప్రజాభిప్రాయ సేకరణ , టీఎస్టీపీపీ, ఫేజ్-2 (3%ఇ%800



మెగావాట్లు) జనవరి 28, 2025న.. జ్యోతినగర్లోని టీటీఎస్లోని జెడ్పీహెచ్ఎస్ క్యాంపస్లో నిర్వహించబడింది.పెదపల్లిలోని కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కోయ శ్రీ హర్ష, విచారణకు అధ్యక్షత వహించి, ప్రజలు, స్థానిక నాయకులతో సంభాషించారు.ఎన్టీపీసీ తెలంగాణ ఫేజ్-2 నిర్మాణానికి ప్రజల అనుమతి పొందడం ఈ ప్రజాభిప్రాయ సేకరణ లక్ష్యం.ప్రతిపాదిత మూడు కొత్త విద్యుత్ ఉత్పత్తి యూనిట్లపై చర్చలు జరిగాయి, ఒక్కొక్కటి 800 మెగావాట్ల సామర్థ్యంతో, ప్రజల అభిప్రాయాలను కూడా విన్నారు.ఎన్టీపీసీ తెలంగాణ ఇప్పటికే 800 మెగావాట్ల సామర్థ్యంతో ఉన్న రెండు యూనిట్ల ద్వారా (1600 మెగావాట్లు) విద్యుత్ ఉత్పత్తి చేస్తుండటం గమనార్హం. ఈ ప్రాజెక్టు ఫేజ్-2 కింద, 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మూడు అదనపు విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు నిర్మించబడతాయి, దీని వలన ఎన్టిపిసి తెలంగాణ మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 4000 మెగావాట్లకు పెరుగుతుంది. ఫేజ్-2 విజయవంతంగా పూర్తయిన తర్వాత, ఎన్టిపిసి రామగుండం తో పాటు ఈ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం పరంగా దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ప్లాంట్ అవుతుంది.ఈ కార్యక్రమంలో, అనేక మంది సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలను లేవనెత్తారు, వీటిని అధికారులు పరిష్కరించారు. రాబోయే యూనిట్ల గురించి వివరణాత్మక సమాచారాన్ని కూడా అందించారు. సమీప సమాజ అభివృద్ధి కోసం ఎన్టిపిసి (రామగుండం తెలంగాణ) యొక్క సి ఎస్ఆర్ -సి డి చేపట్టాల్సిన వివిధ కార్యకలాపాలను కూడా వారు సూచించారు, ప్రతిపాదించారు. మన దేశంలో గొప్ప అభివృద్ధి కోసం ఎమ్మెల్యే, స్థానిక సంస్థలు, పి ఏ పి లతో సహా అన్ని వాటాదారులు తెలంగాణ ప్రాజెక్ట్ యొక్క ఫేజ్-2 ను హృదయపూర్వకంగా స్వాగతించారు. ఈ కార్యక్రమాన్ని ముగించిన శ్రీ హర్ష, ప్రజలకు 5 గంటలకు పైగా సమయం ఇచ్చామని, మీ అందరి సమస్యలను విన్నామని, సంబంధిత విభాగానికి పంపే ప్రతి విషయాన్ని మినిట్ ఆఫ్ మీటింగు లో గుర్తించామని, సంబంధిత విభాగానికి పంపుతామని అన్నారు. కోయ శ్రీ హర్ష కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్,పెద్దపల్లి తో పాటు, ఈ కార్యక్రమంలో శ్రీమతి అరుణశ్రీ, , అదనపు కలెక్టర్, (స్థానిక సంస్థలు),తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు, రామగుండం ప్రాంతీయ అధికారి బి. బిక్షపతి,ఇ ఇ, ఆర్డిఓ , గంగయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే, రామగుండం, ఎన్ టి పి సి సెంట్రల్ ఎన్ బి సి సభ్యుడు బాబర్ సలీం పాషా, రామగుండం, తెలంగాణ ప్రాజెక్ట్ హెడ్ చందన్




కుమార్ సమంత, ఎన్జి ఓ ల ప్రతినిధులు, విద్యాసంస్థల ప్రతినిధులు, పర్యావరణ నిపుణులు, సామాజిక కార్యకర్తలు, వైద్య, న్యాయ నిపుణులు, స్థానిక,జిల్లా నాయకులు, ఎన్ టి పి సి నుండి సీనియర్ అధికారులు,ప్రాజెక్ట్ వాటాదారులు, సమీప గ్రామాల ప్రతినిధులు సహా 3,000 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 48 మంది పాల్గొని ప్రసంగించారు

# రక్తదానం ప్రాణదానంతో సమానం.







పొన్నూరు(జనం రిపోర్టర్ ):రక్తదానం ప్రాణదానంతో సమానమని, విద్యార్థులు అందరూ రక్తదానానికి పూనుకోవాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం విద్యార్థులు రక్తదానం చేశారు. యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విభాగం, గుంటూరు జీజీహెచ్, నీడ్స్ బ్లడ్ బ్యాంక్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఓ చోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉన్నదని తెలిపారు. విద్యార్థులు తాము రక్తదానం చేయడంతోపాటు మిత్రులను కూడా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48 గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకుంటుందని వెల్లడించారు. రక్తాన్ని కృత్రిమంగా తయారుచేయలేమని, ఎవరైనా దానం చేస్తేనే లభిస్తుందని వెల్లడించారు. ప్రమాదాల సమయంలో బాధితులకు రక్తం అవసరం ఎంతో ఉంటుందని చెప్పారు. రక్తదానం వల్ల నేడు ఎంతో మందిని వైద్యులు బతికించగలుగుతున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ కాలేజికి చెందిన 552 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్సస్ విద్యార్థులు, పాల్గొన్నారు.

# డి టి ని అభినందించిన రేషన్ డీలర్లు.

డిప్యూటీ తహసీల్దార్ కు పుష్పగుచ్చం అందిస్తున్న డీలర్ల సంఘ ప్రతినిధులు.






నరసాపురం,(జనం రిపోర్టర్ ):రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవా అవార్డు దక్కించుకున్న నరసాపురం డిప్యూటీ తహసీల్దార్ ఎస్ ఎస్ ఎస్వి ప్రసాద్ ను మంగళవారం నరసాపురం డీలర్ల సంఘం అభినందించింది. రెవెన్యూ కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు అధికారి వీర వెంకట సత్యనారాయణ, కార్యదర్శి కొనగళ్ళ అనంత సత్య వెంకట సుబ్బారావు (బాబు), ట్రెజరర్ సమయమంతులు సర్వేశ్వరరావు, సభ్యులు యుగంధర్ లు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.

## హజ్రత్ తాజుద్దీన్ బాబా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 28. 6వ డివిజన్ సప్తగిరి కాలనీలో నీ హజ్రత్ తాజుద్దీన్ బాబా 164వ.



జన్మదిన సందర్భంగా మంగళవారం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మటన్ సింగ్ రాజ్ ఠాగూర్ పాల్గొని, తాజుద్దీన్ బాబా దర్గాలో పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం బాబా వారికి చాదర్ సమర్పించారు. ఆలయ పెద్దలు భక్తులకి దస్తరు బంద్ చేయడం జరిగింది. అనంతరం అన్నదనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్, నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# దేవుని సన్నిధిలో.... సంపూర్ణ సంతోషం




పెదకాకాని (జనం రిపోర్టర్ ):స్థిర హృదయముతో ప్రభువుని హత్తుకోవాలిదాతృత్వానికి, ప్రోత్సాహానికి మారుపేరుగా మారాలి.మరనాత నామస్మరణతో మారుమోగిన ప్రాంగణంబైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్.ఏసుప్రభు మనకు బహుమతి అయి ఉన్నారు, దేవుని సన్నిధిలో అడుగుపెట్టిన ప్రతి ఒక్కరికి సంపూర్ణ సంతోషం లభిస్తుందని బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ అన్నారు.ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో వేయబడిన పందిరిలో ఫాదర్ ఎం దేవదాసు అయ్యకు దేవుడు బయలపరిచిన 87వ బైబిల్ మిషన్ మహోత్సవాలు మంగళవారం మూడో రోజుకు చేరుకున్నాయి. మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ వాక్యోపదేశం కొనసాగిస్తూ... ప్రతి ఒక్కరు ప్రభువుని స్థిర హృదయంతో హత్తుకొనడం ద్వారా మనలో ఉన్న మాలిన్యం తొలగి పరిపూర్ణ వ్యక్తులుగా మారతామన్నారు.మానవ శరీరంలో అవయవాలన్నీ ఒకే రీతిలో సమిష్టిగా, శ్రద్ధగా పనిచేస్తాయో అదే మాదిరిగా ప్రతి క్రైస్తవ విశ్వాసి సమిష్టిగా భాగస్వామ్యం కలిగి సంఘాల అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు.నేటి సమాజంలో నిరాశ, నిరుత్సాహం, అభద్రతాభావంవంటి అంశాలతో అనేకమంది ప్రజలు మనోవేదనతో ఉన్నారని తెలిపారు.బైబిల్ గ్రంధంలో ఉన్న బర్నబా అవలంబించిన ఉత్తమ లక్షణాలను, లక్ష్యాలను భక్తులకు ఉదహరించి







ఆయన తెలిపారు., దాతృత్వం కలిగిన దాతగా,, నమ్మకమైన స్నేహితుడిగా, క్షమా గుణం కలిగిన వ్యక్తిగా, నిత్యం ప్రోత్సాహం అందించే వ్యక్తిగా ఉన్నారని వివరించారు.కాబట్టి నేటి సమాజంలో ఉన్న ప్రజలు ఇతరుల పట్ల ప్రేమ కనబరుచుట,, సత్కార్యములు చేయుట, సహవాసం, స్నేహభావం, సత్ భక్తి, సమాధానం తో పాటుగా పరస్పరం ప్రోత్సహించుకునేందుకు, దాతృత్వం చేసేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.సత్కార్యములు చేయుటతోనే.....

సత్కార్యములు చేయుట, దాతృత్వం కనబరచుట వంటి ఉత్తమ లక్షణాలు ఉన్నప్పుడు, ఆశ్చర్యకరమైన కార్యములు మన జీవితంలో జరుగుతాయని అన్నారు. ప్రేమా ,దయతో ఎదుటివారికి చేసిన ఉపకారం కు ఎలాంటి ఖరీదు కట్టవద్దన్నారు. అదే మాదిరిగా ఇతరులు చేసిన మేలును ఎప్పటికీ మరచిపోకూడదు. ఎలాంటి అంచనా లేకుండా ఇతరులకు కూడా సహాయం చేయాలి. ఆపదలో ఉన్న వీలైనంత ఎక్కువ మంది కి సహాయం చేయడానికి ప్రయత్నం చేద్దామని కోరారు.మనం ఎవరికైనా సహాయం చేస్తే, ఎవరైనా మనకు సహాయం చేస్తారు అనే నినాదంతో ఉన్న నైతిక విలువలు తెలిపే " పెయిడ్ ఇన్ ఫుల్ విత్ వన్ గ్లాస్ ఆఫ్ మిల్క్" స్టోరీని ఉదాహరించి వివరించారు.మరనాత నామస్మరణతో మారుమోగిన ప్రాంగణంఏసుప్రభువా త్వరగా రమ్ము అనే భావంతో మరనాత శబ్దంతో మహోత్సవాల ప్రాంగణం మారుమోగింది.బైబిల్ మిషన్ క్రైస్తవ జనంగానికి మరనాత శబ్దం ఆత్మీయతకు నాందిగా ఉంది.రజత వార్షికోత్సవం... మహోత్సవం.బైబిల్ మిషన్ అధ్యక్షులు, పెద్ద కాకాని స్వస్థిశాల నిర్వాహకులు రెవరెండ్. జె. శామ్యూల్ కిరణ్ మహోత్సవాల నిర్వహణ బాధ్యతను చేపట్టి ఈ సంవత్సరానికి 25 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈ సంవత్సరం రజిత వార్షికోత్సవం... మహోత్సవముగా సకల జనులకు ఆశీర్వాదకరముగా, దేవునికి మహిమ కరముగా ప్రార్థనలు జరిగాయి.తొలుత కృష్ణాజిల్లా సంగీత బృందం క్రైస్తవ కీర్తనల ఆలపించారు. బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్ రేవరెండ్ పి. జాన్ దేవదాసు సందేశం అందిస్తూ... దయామయుడు ప్రభు నీడలో నీడలోప్రతి ఒక్కరూ వర్ధిల్లాలని కోరారు. బైబిల్ గ్రంధంలోని ఏలియా ప్రవక్త గురించి వివరించారు. ప్రపంచ ప్రజలను మేలుకొలపటానికి మహోత్సవాలు దోహద పడతాయన్నారు. దేవుడు రెండో రాకడ వరకు ఉండే మిషన్ బైబిల్ మిషన్ అని కొనియాడారు. జాయింట్ సెక్రటరీ రేవరెండ్. జె ఆగమనరావు దేవుని వాక్యం అందిస్తూ.. దేవుని ఆరాధించేవారు కృతజ్ఞత భావం కలిగి ఉండాలన్నారు. ఏసుప్రభువును వెంబడించిన శిష్యులు తగ్గించుకొని ధన్యులయ్యారన్నారు. అదే మాదిరిగా ప్రతి ఒక్కరూ తగ్గింపు జీవితం కలిగి ఉండాలని సూచించారు. వీరితోపాటు మంగళవారం సాయంత్రం,రేవరెండ్ జే. వినోద్ కుమార్, పాస్టర్లు జి శామ్యూల్, వి. సతీష్ బాబు తదితరులు దైవ సందేశాలు అందించారు.నేటితో మహోత్సవాలు ముగింపు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవ ప్రాంగణంలో ఫాదర్ ఎం దేవదాసు అయ్యకు దేవుడు బయలపరిచిన నాలుగు రోజుల 87వ బైబిల్ మిషన్ మహోత్సవాలు బుధవారంతో ముగుస్తాయి.బుధవారం పశ్చిమగోదావరి జిల్లా సంగీత బృందం ప్రత్యేక గీతాలను ఆలపిస్తారు. బైబిల్ మిషన్ జాయింట్ సెక్రెటరీ రెవరెండ్ ఎం. రవి, రెవరెండ్ డి. ఉజ్జీవం, రెవరెండ్. ఏ తిమోతి రాజు, పాస్టర్ ఆర్. షాలేము రాజు దైవ సందేశాలు అందిస్తారు. బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ 2025 మహోత్సవాల రిపోర్టును వెల్లడిస్తారు. బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్ రేవరెండ్ పి. జాన్ దేవదాసు ఆఖరి ప్రార్థనతో మహోత్సవాలు ముగుస్తాయి.

# విద్యార్థులకు అవగాహన



రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె నగరంలోని చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను, రేపల్లె నగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ మల్లికార్జున్ గారు సందర్శించడం జరిగింది. ప్రతి మంగళవారం పాఠశాల సందర్శన అనే కార్యక్రమంలో భాగంగా సి.ఐ పాఠశాలను సందర్శించి ... విద్యార్థినీ, విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు, పాజిటివ్ థింకింగ్, పట్టుదల సమయస్ఫూర్తి అవగాహన వంటి విషయాలను కలిగి ఉండటం వలన జీవితంలో ఎంత రాణించవచ్చు అనే విషయాన్ని కథల రూపంలో విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. అలాగే నెగిటివ్ థింకింగ్, తొందరపాటుతనం వలన జరిగే అనర్థాలను గురించి కూడా విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. మధ్య మధ్యలో విద్యార్థినీ ,విద్యార్థులను జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు సంధిస్తూ, విద్యార్థుల యొక్క ఆసక్తి ,దార్శనికత, అవగాహనలను పరిశీలించి వారికి ఆ విషయాన్ని పెంపొందించుకోవడానికి సూచనలు సలహాలను ఇచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ అవర్ణ గారు మాట్లాడుతూ సిఐ మల్లికార్జున, అందించిన ఈ అమూల్యమైన సందేశాన్ని పాటించాలని కోరారు...ఇందులో భాగంగా నర్సరీ నుండి యు కె జి వరకు గల విద్యార్థినీ విద్యార్థులు, ఈ సంవత్సర కాలంలో వాడు నేర్చుకున్న విషయాలను వారి అవగాహనను వ్యక్తపరుస్తూ, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి జీవితము బుడిబుడి అడుగులతోనే మొదలవుతుంది ,అనే విషయాలు మనకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి. పాఠశాల ప్రయాణం లో వారు ఏ ఏ విషయాలను నేర్చుకుంటున్నారు అనే ఆసక్తి ఉండి తీరుతుంది. వారి ఆసక్తిని, వారి పిల్లల ప్రయాణాన్ని, వారి కళ్ళకు కట్టినట్లుగా చూపించడమే ఈ "ఫుట్ ప్రింట్స్" యొక్క ముఖ్య ఉద్దేశమని ...కరస్పాండెంట్ కుర్రా అవర్ణగారు తెలియజేశారు.

# ధన శ్రీ పట్టణ సమాఖ్య ప్రతినిధులు , ఆర్ పి లతో సమావేశం....

స్వశక్తి సంఘాల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి....

జిల్లా అదనపు కలెక్టర్,రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 28. సంఘాలలో లేని పేద మహిళలను గుర్తించి కొత్త సంఘాలను ఏర్పాటు చేయించాలని మెప్మా సిబ్బందిని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం ధన శ్రీ పట్టణ సమాఖ్య ప్రతినిధులు , ఆర్ పి లతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ... కొత్త స్వశక్తి సంఘాల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు . అలాగే అర్హత లేని సభ్యులను , పని చేయని సంఘాలను గుర్తించి తొలగించాలని అన్నారు. స్వశక్తి సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ఇప్పించాలని అన్నారు. స్త్రీ నిధి ద్వారా భీమా సౌకర్యంతో పాటు విస్తృత ప్రయోజనాలు ఉన్నందున అమలు చేయడానికి



ధన శ్రీ పట్టణ సమాఖ్య సహకారం అందించాలని అన్నారు. పి ఎం స్వనిధి లో బాగంగా మరికొంత మంది వీధి వ్యాపారులకు ప్రయోజనం కలగడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వశక్తి సంఘాల , వీధి వ్యాపారుల ఎన్ పి ఎ జాబితా పై దృష్టి సారించి ఋణ బకాయలు వసూళ్లయ్యేందుకు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ సతీష్ బాబు , స్త్రీ నిధి సంస్థ రీజనల్ మేనేజర్ దుర్గా ప్రసాద్, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , శమంత , ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## : మా డ్రైనేజీ సమస్య పరిష్కారం ఎప్పుడు? పలుమార్లు అధికారులకు వినతి





స్పందించని అధికారులు వేటపాలెం జనవరి 28 ( జనం రిపోర్టర్) మండలం పరిది లోని వేటపాలెం పంచాయితీ లో గత కొన్ని సంవత్సరాల క్రితం డ్రైనేజీ నిర్మించేందుకు గ్రామంలోని పలు వీధుల్లో గుత్తేదారులు డ్రైనేజ్ పనులు ప్రారంభించారు. ఈ డ్రైనేజీ పనులను పూర్తి కాకుండానే, పలుచోట్ల డ్రైనేజీని కలపకుండా గుత్తేదారు వదిలివేయడంతో గ్రామంలో డ్రైనేజ్ సమస్య ఏర్పడింది ప్రజలు తెలిపారు. సంవత్సరాలు గడిచిపోతున్నప్పటికీ, నాయకులు మారినప్పటికీ సమస్య పరిష్కరించబడలేదు. అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థతో ప్రధాన రోడ్లు మురి నీటి మయంగా మారుతున్నాయి. లోతట్టు వీధుల్లో మురికి నీరు ఏరులై పోరాటం వల్ల ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. సోమవారం శ్రీ సాయి స్కూల్ సెక్రెటరీ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ రోడ్ లో తమ స్కూల్, ప్రభుత్వ జడ్పీ పాఠశాలలు ఉన్నాయని. చుట్టుపక్కల అపార్ట్మెంట్ల నుంచి వచ్చే మురుగు నీరు రోడ్లపైనే నిలిచిపోతుందని తీవ్ర దుర్వాసన వస్తుందని పిల్లలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉందని, పంచాయతీ సెక్రెటరీ కు పలుమార్లు తెలిపినప్పటికీ ఎటువంటి స్పందన లేదన్నారు. కనీసం డ్రైనేజీ పూడిక తీసి, మురుగు నీరు పారే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజా ఆందోళనతో రోడ్లపైకి రావాల్సి ఉంటుందని పలువురు హెచ్చరించారు.

## అంబేడ్కర్ విగ్రహంపై దాడి చేసిన వాడిపై కఠిన చర్యలు తీసుకోవాలీ డి ఎచ్ పి ఎస్ హనుమంతు డిమాండ్



మడకశిర (జనం రిపోర్టర్ ):సోమవారం పంజాబ్ రాష్ట్రంలోని అమృత్ సర్ లో ఉన్న విగ్రహాన్ని సుత్తితో పగలగొట్టె ప్రయత్నం చేస్తూ అంబేడ్కర్ విగ్రహాన్ని కొట్టడం అంటే దేశంలోని యావత్ అంబేడ్కర్ అభిమానులను కొట్టడంతో సమానమే అని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహంపై దాడి చేసిన వాడిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత దేశానికి రాజ్యాంగం రచించి దేశం యొక్క దశ దిశ నిర్దేశించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ డాక్టర్ బి అర్ అంబేడ్కర్ అలాంటి మహనీయుని విగ్రహాన్ని సుత్తితో పగలగొట్టె ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు భారత దేశంలో యళ్ళ సంవత్సరాలుగా మను ధర్మ శాస్త్ర ఆధారంగా దేశాన్ని పరిపాలించిన వ్యవస్థ ఏదైతే ఉందో ప్రధానంగా కుల వ్యవస్థను,అసమానతలను, అంటరానితనాన్ని, రూపుమాపడానికై తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించారు,దేశంలో ఆర్థిక వ్యవస్థను సరి చేయడానికి మార్గదర్శం చూపించిన వ్యక్తి, మహిళలకు సమాజంలో పురుషులతో సమానంగా సమాన అవకాశాలను కల్పించిన మహోన్నత వ్యక్తి, కార్మికుల పక్షపాతి, దళిత జన ఉద్ధారకుడు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతికై జీవితాంతం పోరాటం చేసి వారి ఎదుగుదలకు శాశ్వత పరిష్కారం చూపించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్, దేశంలో ప్రతి ఒక్క నాయకుడు వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పని చేస్తే,భారత దేశం నుండి ఏమి ఆశించకుండా ఈ దేశంలో పుట్టాను భారత దేశం కోసం దేశంలో నివసిస్తున్న ప్రజల కోసం అనుక్షణం పనిచేసిన నిస్వార్థ సేవకుడు అంబేడ్కర్, ఒకనాడు క్షత్రియుల మహారాణులా కడుపులో రాజులు పుడితే, నేడు ఓటు అనే అస్త్రం ద్వారా దేశాన్ని పరిపాలించే రాజులు పుడుతున్నారు వాడు ఎస్సినా ఎస్టినా,బిసిన ,మైనార్టీనా, హిందువా,ముస్లిమా,క్రిష్టియన్నఅన్నభేదబావము లేకుండా గల్లి నుండి డిల్లు దాకా ఓటు అనే బ్రహ్మాస్త్రం ద్వారానే రాజులు పుడుతున్నారు, ఒకనాడు కుమ్మరి ఇంట్లో కుమ్మరి పని చేసే కమ్మరి ఇంట్లో కమ్మరి పని చేసే మాదిగ ఇంట్లో చెప్పులు కుట్టే పనిచేసే నేతకాని ఇంట్లో బట్టలు నేసే గౌడ ఇంట్లో కళ్ళు గీసే,మాదిగ ,మాల ఇళ్లలో పాచి పనిచేసే అలా కులవృత్తులు చేసుకొని జీవిస్తున్న వారి ఇళ్ళలో నేడు వారి ఇల్లు సుప్రీంకోర్టు జడ్జిలు పడుతున్నారు,డాక్టర్లు పుడుతున్నారు,కలెక్టర్లు ఎస్పీలు పుడుతున్నారు, ఇంజనీర్లు పుడుతున్నారు మంచి మంచి ఉద్యోగాలు చేసుకుని సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం హక్కులను రాజ్యాంగం ద్వారా కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గారిది, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంతటి ఘన కీర్తిగల నాయకుని యొక్క విగ్రహంపై దాడి చేయడమంటే యావత్ దేశ ప్రజలపై దాడి చేయడమే అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం. పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం. వాడిపై కఠిన చర్యలు తీసుకొని ఇకమీదట ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు పై ఉందని అన్నారు

## రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం ప్రొద్దుటూరు లో

### ఎక్స్ పీరియం పాంబర్క్ ఏకో ఫ్రెండ్లీ పార్కును తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మెగాస్టార్ చిరంజీవి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : శంకర్పల్లి జనవరి 28 (జనం రిపోర్టర్) శంకర్పల్లి మండల పరిధిలోని పొద్దుటూరు ఎక్స్పీరియన్ పార్కు ఏకో ఫ్రెండ్లీ పార్కును తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మంగళవారం నాడు ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎంపీ సీఎం రమేశ్, ఎక్స్ పీరియం వ్యవస్థాపకులు, చైర్మన్ రామడుగు రాందేవ్ రావు, పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, తదితరులు పాల్గొన్నారు...

## మురుగు నీటి కాలువలను శుభ్రం చేయడానికై వాహనాలు వెళ్ళడానికి ఆటంకంగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలి.....

### స్థానిక సంస్థలు,రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 28. ఉపరితల మురుగు నీటి కాలువలను శుభ్రం చేయడానికై వాహనాలు వెళ్ళడానికి ఆటంక%శీ%గా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లలో పలు సమస్యలను మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ముప్పది రెండవ డివిజన్ ఎల్ బి నగర్ లో ఇండ్ల మధ్య ఉన్న పెద్ద కాలువలో పూడిక తొలగించడానికి, వాహనం వెళ్లడానికి ఇబ్బందవుతున్న దృష్ట్యా అడ్డుగా ఉన్న గోడ లను తొలగించాలని, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. పెద్ద పెద్ద కాలువల్లో యంత్రాలతోనే శుభ్రం



చేయించాలని అన్నారు. ఇరవై మూడవ డివిజన్ లోని అంబేద్కర్ కాలనీలో గుంతలోని మురుగు నీటిని, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనం సహాయంతో వెంటనే తొలగించాలని ఆదేశించారు. సమస్య శాశ్వత పరిష్కారం కొరకు తగు చర్య తీసుకోవాలని ఆదేశించారు. ఇరవై రెండవ డివిజన్ లో నల్లా పైపులలో ఏర్పడిన లీకేజీ ని పరిశీలించి వెంటనే మరమ్మత్తు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాయలింగు, ఇ ఇ రామన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , పారిశుధ్య పర్యవేక్షకులు యూసుఫ్ , రాజబాబు , సంపత్ , సోమేష్ తదితరులు ఉన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా అమరచింత వాసి జాన్ వెస్లీ




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా అమరచింతకు చెందిన జాన్ వెస్లీ ఎన్నికయ్యారు సంగారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 28వ తేదీ ముగింపు సభలో కేంద్ర నాయకత్వం విజయ రాఘవన్ ప్రకాష్ సమక్షంలో జాన్ వెస్లీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాన్ వెస్లీ చిన్నప్పటినుండి ప్రజా ఉద్యమాలలో పాల్గొంటూ వామపక్ష భావాలతో పెరిగారు. సిపిఎం పార్టీలో అంచలంచెలుగా ఎదిగారు. ఏకంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవ్వడం పట్ల అమరచింత మండల సిపిఎం నాయకులు జిఎస్ గోపి అజయ్ వెంకటేష్ ఆర్ ఎన్ రమేష్ రవి శ్యాంసుందర్ తో పాటు పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జాన్ వెస్లీ ని ఎంపిక చేసిన కేంద్ర నాయకత్వానికి కృతజ్ఞతలు.

## న్యాయ పోరాటానికి కేంద్రం ఇచ్చిన గౌరవమే పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి ఆంజనేయులు



మడకశిర (జనం రిపోర్టర్ ): ఉద్యమ నాయకులు మందకృష్ణ మాదిగ వారికి పద్మ శ్రీ పురస్కరిస్తున్న సందర్భంగా,రోళ్ల మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి ఆంజనేయులు శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డుల్లో దళితుల మీద వివక్ష అంటారు కానీ అవార్డు ఇస్తే వచ్చిన వ్యక్తి మీద సాటి దళితులే విమర్శలు చేస్తున్నారు దళితులకు పద్మశ్రీ లాంటి కేంద్ర పురస్కారాలు రావడం అత్యంత అరుదు అలాంటిది సాటి దళితుడికి పద్మశ్రీ వచ్చినందుకు మిగిలిన దళిత కులాలు సంతోషించాల్సిన విషయం మందకృష్ణ మాదిగ వారిని కేవలం వర్గీకరణ పోరాట నాయకుడు మాత్రమే,కాదు వృద్ధులు, వికలాంగుల పెన్షన్ల కోసం పోరాటం చేసిన వ్యక్తిగా తెలంగాణ ఉద్యమ నాయకుడిగా దళితుల మీద వివక్ష చూపిన వారిని ఎదిరించిన నాయకుడిగా పిల్లల గుండె జబ్బుల ఆపరేషన్ల కోసం పోరాడిన నాయకుడిగా గుర్తించాల్సిన అవసరం ఉంది గుండె వ్యాధుల పిల్లల కోసం మందకృష్ణ చేసిన పోరాటం వల్లనే ఆరోగ్యశ్రీ అనే ఆలోచన వచ్చింది అని ఆనాడు రాజశేఖర్ రెడ్డి గారే అంగీకరించారు కాబట్టి వర్గీకరణ వ్యతిరేకులు కూడా ఆయన పోరాటాల ద్వారా పద్మశ్రీ అవార్డు పొందిన దళిత నాయకుడు మందకృష్ణ ని అభినందించాలని కోరుకుంటున్నాను ఎస్సీ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం కేటగిరి రిజర్వేషన్లు గా విభజించి దళితుల్లో అత్యంత,వెనుకబడిన వర్గాల వారికి న్యాయం చేయాలని డిమాండ్1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి1997లో నారావారి పల్లె నుంచి హైదరాబాదు వరకు 50 రోజులు పాటు 1052 కిలోమీటర్లు మహాపాదయాత్ర చేశారు 2007 మేలో నిరవధిక నిరాహార దీక్ష చేశారు,అణగారిన వర్గాల కోసం మూడు దశాబ్దాలుగా ఆయన చేస్తున్న ఉద్యమంలో న్యాయం ఉందనడానికి సాక్ష్యంగా కేంద్రం పద్మశ్రీ పురస్కారాన్ని ఇవ్వడమే అని ఆయన కొనియాడారు మందకృష్ణ మాదిగ వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజే శారు

## స్థల దాతలు ఆకుల బాబు , ఆకుల కిషోర్ కి ముస్లిం సోదరులు ఆత్మీయ సన్మానం...



నార్పల మండల(జనం రిపోర్టర్ ): కేంద్రం అయిన నార్పలలో జనవరి 18, 19వ తేదీల్లో జరిగిన జిల్లా స్థాయి ఇస్తామా నిర్వహణకు స్థలమిచ్చిన స్థలదాతలు ఆకుల బాబు,ఆకుల కిషోర్ ,కి మంగళవారం స్థానిక ఈద్గా మజీద్ మైదానంలో ముస్లిం సోదరుల జిల్లా ప్రతినిధి అమీర్ భాష ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 సంవత్సరాల తర్వాత నార్పల లో జరిగిన ఇస్తామాను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్థల దాతలు అయిన ఆకుల విజయ్ కుమార్ (బాబు) , , ఆకుల కిషోర్ , సీఐ కవులుట్లయ్య, ఎస్సై సాగర్,కి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా,ఆకుల బాబు , మాట్లాడుతూ మా ఆకుల కుటుంబం ముస్లిం సోదరులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని, తెలిపారు. మా సేవలను గుర్తించి ఇస్తామ అనంతరం ఆత్మీయ సన్మానం చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జైపూర్ పోలీస్ స్టేషన్లో నిర్మధించడం దుర్మార్గమైన చర్య... ప్రజా సంఘాల నాయకులు....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 28. ఎన్ టి పి సి తెలంగాణ విద్యుత్ ప్లాంట్ విస్తరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా, అరెస్టు చేసిన వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని, సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎన్టీపీసీలో వారు మాట్లాడుతూ...తెలంగాణ ప్రాజెక్టు విస్తరణలో భాగంగా జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలకు కలిగే కష్టనష్టాలను, పర్యావరణ హాని, ప్రజల ఆరోగ్యం, ఇబ్బందుల గురించి, ప్రజల పక్షాన మాట్లాడకుండా,ప్రజలు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడించే హక్కును హరిస్తూ, ప్రజలను భయాందోళనలకు గురి చేసే విధంగా, వందలాది మంది పోలీసులను మోహరించి, వివిధ పార్టీల,ప్రజా సంఘాల నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి, జైపూర్ పోలీస్ స్టేషన్లో నిర్మధించడం దుర్మార్గమైన చర్య అని, దీన్ని తీవ్రంగా ఖండిస్తూ,వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంసాని శంకర్, రెండో డివిజన్ కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, ఐఎఫ్టియు చిలుక శంకర్ మరియు వివిధ రాజకీయ పార్టీల,ప్రజా సంఘాల నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, కాదశి మల్లేష్,ఎండి యాకూబ్, కే రాజ్ కుమార్, టి రవీందర్, ఎండి షమీమ్, బి అర్జున్ పాల్గొన్నారు.

## చింతూరు ఐటిడిప ప్రాజెక్ట్ ఆఫీసర్, మండలంలోనిసింగన్నగూడెం అంగన్వాడీ కేంద్రాన్నిప్రారంభించిపక్కనే ఉన్నఅంగన్వాడీ కేంద్రాలనుపరిశీలించిమొక్కలు నాటడం జరిగింది



ఎటపాక(జనం రిపోర్టర్ ): చింతూరు మండలంలో గల సింగన్నగూడెం అంగన్వాడీ కేంద్రాన్ని శ్రీయత ప్రాజెక్టు ఆఫీసర్ అపూర్వభారత్ ప్రారంభయించియున్నారు. నవంబర్ 2023 న సింగన్నగూడెం అంగన్వాడీ కేంద్రం ను పిఓసందర్శించడం జరిగింది కాగా ఆ కేంద్రము పాకలో నిర్వహించడం గమనించి పక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రం శిది లావస్థ లో ఉండటం వలన నిరుపయోగంగా ఉన్నదన్న విషయాన్ని గమనించి అంగన్వాడీ కేంద్రాన్ని పునరుద్ధరింప చేసినారు ఆ కేంద్రాన్ని ఈరోజు అనగా తేదీ 28 1 2025న ప్రారంభించడం జరిగింది. ఈ అంగన్వాడీ కేంద్రము అంగన్వాడీ కేంద్ర నిర్వహించడానికి కావలసిన అన్ని




సదుపాయాలతో తీర్చిదిద్దటం జరిగినది ఈ కేంద్రము లో వంటగది హాలు కరెంటు మంచినీళ్లు టాయిలెట్ లైట్స్ ఫ్యాన్ ఇలా అన్ని సదుపాయాలతో చక్కగా తీర్చి దిద్దడం తో గ్రామస్తులందరూ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చిక నాగార్జున మండల రెవెన్యూ ఆఫీసర్ చిరంజీవి , ఈ ఈమురళి జేఈతరుణ్ సీడీపీఓ పి. విజయ గౌరీ , సూపెర్వైసోర్ ప్రియాంక, టీచర్ రవి , అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఇతర అధికారులు హాజరవటం జరిగింది ఈ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించడం జరిగింది ప్రీస్కూల్ పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టడం జరిగింది ప్రీస్కూల్ పిల్లలతో పాటుగా అపూర్వ భరత్ మరియు మండలాధికారులందరూ కూర్చుని భోజనం చేయటం జరిగింది కార్యక్రమంలో అన్నప్రాసన కార్యక్రమం, కేంద్రం వద్ద చెట్లు నాటించడం జరిగింది

# పపంచంలోనే అత్యంత ఈకో ఫ్రెండ్లీ, అత్యధిక జాతుల మొక్కలు, వైవిధ్యమున్న శిలలు, శిల్పాలు కలిగిన "ఎక్స్ పీరియం" వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి , పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి , పర్యాటక శాఖామాత్యులు జూపల్లి కృష్ణారావు , ఎక్స్ పీరియం చైర్మన్ రాముడుగు రామ్ దేవ్ రావు , రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్య..!!

## వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మొయినాబాద్(జనం రిపోర్టర్ ): మొయినాబాద్ మండల పరిధిలోని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య గారి మాటలు...



రామ్ దేవ్ భారతదేశంలో ఈ ప్రాంతాన్ని నెంబర్ 1 చేస్తున్నందుకు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు. 85 దేశాల నుంచి మొక్కలు తెచ్చి ఆహ్లాదకరంగా చేస్తున్నందుకు కృతజ్ఞతలు. ఇప్పుడు విదేశాల నుంచి ఇక్కడకే రానున్నారు. లండన్ కాదు, ప్యారిస్ కాదు మన హైదరాబాద్ కు వన్నె తెచ్చినందుకు, ఆయనకు మరింత శక్తినివ్వాలని భగవంతున్ని కోరుకుంటున్నాను. ఈ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డు చేయాలని సిఎం ని కోరుతున్నాను. రాబోయే కాలంలో చాలామంది ఇక్కడకు వచ్చే అవకాశం ఉన్నందున ఈ రోడ్డును విస్తరించాలని విజ్ఞప్తి.పర్యాటక శాఖ మంత్రిజూపల్లి కృష్ణారావు మాటలు..గడచిన 25 ఏళ్ల నుంచి ఒక కలకని సుదీర్ఘంగా తపన పడుతూ దీనిని నిజం చేశారు. గ్రేట్ ఎక్స్ పీరియన్స్ ఈ ఎక్స్ పీరియం. దేశానికే కాదు.. ప్రపంచానికి తలమానికం ఈ ఎక్స్ పీరియం.హైదరాబాద్ అంటే ఆకాశహార్మ్యాలు, గుడులు, చెరువులతో పాటు ఎక్స్ పీరియం కూడా వచ్చింది.తెలంగాణకు ఇది మణిహారం. హైదరాబాద్ లో గోల్కొండ, చార్మినార్ సరసన చేరింది. లైఫ్ చాలా చిన్నది..విలువైంది. ఇలాంటి ప్రకృతి అందాలు చూడాలి. అమెరికాలో వారానికి 2 రోజులు ఆటవిడుపు గడుపుతారు. కనీసం సంవత్సరానికి మనం 10,15 రోజులు గడపాలి. దీనివల్ల మన ఆలోచన



విధానం మారుతుంది. ఆహ్లాదం కలుగుతుంది. యావత్తు రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని కూడా చూడాలి.ఇంత గొప్ప నిర్మాణాన్ని చేపట్టిన రామ్ దేవ్ గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మాటలు...:ఎకో టూరిజం ప్రారంభించడానికి తన పాతిక సంవత్సరాల ఆదాయాన్ని, అనుభవాన్ని ఈ 150 ఎకరాల్లో ఈ పార్కును ఏర్పాటు చేసి నాతో పాటు చిరంజీవి, మంత్రులు, నాయకులతో కలిసి ప్రారంభింపజేసినందుకు అభినందనలు.మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులు, మంత్రులతో చర్చింది తెలంగాణ ఐటీ, ఫార్మా రంగాలలో రాణించాం. మౌలిక సదుపాయాల రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థలు రాష్ట్రంలోకి వచ్చాయి.తెలంగాణకు కావల్సింది టెంపుల్ , హెల్త్ టూరిజం, ఈకో టూరిజం రావాలి. ఈ రెండు రాష్ట్ర గుర్తింపు గౌరవాన్ని పెంచుతాయి.శుభకార్యక్రమాలు చేయాలంటే ఇతర దేశాలు, ప్రాంతాలకు వెళ్లి చేసుకుంటున్నారు. బెంగుళూరు జిందాల్లో చేరాం అంటుంటారు. మందిరాలు దర్శించాలంటే తమిళనాడు, ఇతర రాష్ట్రాలకు వెళు న్నాం. ఫారెస్ట్ ప్రకృతిని చూడాలంటే మధ్యప్రదేశ్ కు వెళ్తున్నాం. కానీ అన్ని సదుపాయాలున్న తెలంగాణ రాష్ట్రంలో హెల్త్ , ఎకో, టెంపుల్ టూరిజం మీద దృష్టి పెట్టలేదు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మందిరాలున్నాయి. నల్లమల్ల టైగర్ ఫారెస్ట్, కృష్ణానది జలాలు పారిస్తున్న ప్రాంతం, మల్లెల తీర్థం వంటి ప్రాంతాలున్నాయి. వీటికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల ఎకో టూరిజం వెనుకబడుతుంది. ఇటీవలే ఎకో టూరిజంపై క్యాబినెట్ లో చర్చించాం. త్వరలోనే టూరిజం పాలసీ తీసుకొస్తాం. కానీ ప్రభుత్వం కంటే ముందే ఎకో టూరిజం మీద అద్భుతాన్ని సృష్టించారు. ఇది రాష్ట్రానికి గుర్తింపు, గౌరవం, ఆదాయం తీసుకొస్తుంది.ప్రముఖులు ఇళ్లు కట్టుకుంటే గోదావరి జిల్లా నుంచి మొక్కలు తెప్పించుకునే పరిస్థితి నుంచి నేడు ఇక్కడి నుంచి మొక్కలు తెచ్చుకునేటట్లు చేశారు.ఇక్కడ జరిగిన అభివృద్ధి 30 శాతమే. రానున్న ఏడాదిలో అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా మారుతుంది. వికారాబాద్ కా హవా...లాకోం రూపాయికా దవా అని మా ఎమ్మెల్యే "కాలే యాదయ్య" అంటారు.వికారాబాద్



లో సాధారణంగా 2 గంటల ఉష్ణోగ్రత తక్కువ. ఇక్కడకు టీబీ వస్తే ఇక్కడి వాతావరణం, ప్రకృతి సహజ వనరుల వల్లే వారికి తగ్గుతుంది.పెద్ద పరిశ్రమల వాళ్లు ఇక్కడ వికారాబాద్ ప్రాంతాన్ని ఎకో టూరిజంలో పూర్తి స్థాయిలో చేయనుంది. దీనికంటే ఒక అడుగు ముందు రామ్ దేవ్ రావు వేశారు. ఇది ప్రాతిపదిక అవుతుంది. దీనికి ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తుంది.వ్యాపార కేంద్రంగానే కాకుండా పర్యాటక క్షేత్రంగా అవతరిస్తుంది.ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఒక ప్రత్యేకత ఉంది. రాష్ట్రం ఆలోచనకు అనుగుణంగా ఉంది. ఎకో టూరిజంలో ఎలాంటి పార్కులు డెవలప్ చేయాలనుకుంటున్నామో.... వరి పండిచడమే కాదు.. ప్రకృతి వనరులు పెంచాలనుకుంటున్నాం. రైతులు పెంచే మొక్కలు కొనుగోలు చేసేలా చేస్తున్నాం. మొక్కలు పెంచడానికి క్షేత్రాలు ఇస్తున్నాం. ఆరు నెలలే పెంచడం వల్ల 20, 30 శాతానికి మించి బతకడం లేదు. 2, 3 సంవత్సరాలు నిండి, పెంచిన మొక్కలు నాటితే బాగా బతుకుతాయి. ఒక్క సీజన్ కాపాడితే సరిపోతుంది. ఇందుకు సంబంధించి సంబంధిత అధికారులకు నేను ఆదేశాలు ఇస్తాను. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విధివిధానాలుచర్చించి, సవరించి ప్రకృతి పరిరక్షణ కోసం పాటుపడుతాం. రామయ్య కి పద్మ భారత ప్రభుత్వం ఇచ్చింది. మొక్కలు నాటడంలో రాణించినందుకు ఆయనకు ఈ గుర్తింపు ఇచ్చింది. రామయ్య లాంటివారిని ఆదర్శంగా తీసుకోవాలి.తల్లి పేరుమీద విద్యార్థులు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలనే విధానాన్ని తీసుకొస్తున్నాం. దీనివల్ల రాష్ట్రంలో కొన్ని కొట్లాది మొక్కలను పెంచవచ్చు. త్వరలోనే దీనిపై విధివిధానాలపై వస్తాం.దీనిని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దండి. ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,

మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అక్రమ రవాణా లు, అసాంఘిక కార్యకలాపాలు జరిపితే కఠినమైన చర్యలు తీసుకోండి. - జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ): వికారాబాద్జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన కేసుల పట్ల సమీక్షా నిర్వహించి ఇదివరకు నమోదు అయినా కేసుల వివరాలను తెల్సుకొని, కేసులకు సంబందించిన ఫైల్స్ పరిశీలించడం జరిగింది. ఇట్టి సమావేశం లో జిల్లా ఏస్పీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తి చేయాలని, పోలీస్ అధికారులందరు రోడ్డు ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు జరుగుటకు కారణాలు తెలుసుకొని వాటిని తగ్గించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నమోదు అవుతున్న పోలీస్ స్టేషన్ లలో కళ జాత బృందం అధికారులతో ప్రజలలో అవగాహన కల్పించాలని, ఇసుక, గుట్కా మరియు పిడిఎస్ రైస్ అక్రమ రవాణా ను అరికట్టాలని, ప్రజలలో సిసిటివి ల పైన అవగాహన కల్పించాలని తెలిపినారు. వీకెండ్ లలో



డ్రంక్ %డ% డ్రైవ్, ఓపెన్ బుజింగ్ మరియు వెహికిల్ చెకింగ్ ను ఏర్పాటు చేసుకోవాలని, %జు-జూవ్ఎ కేసుల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అధికారులందరు కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని కేసు ల యొక్క కన్విక్షన్ శాతాన్ని పెంచాలని, మహిళా సంబందించిన కేసులకు పాల్పడే నేరస్థులపైనా కఠినమైన చర్యలు తీసుకోవాలని, వారి నేర చరిత్రను బట్టి వారిపైన రౌడీ షీట్ లు, పిడి ఆక్ట్ లు కూడా ఏర్పాటు కు రికార్డు ను తయారు చేసుకోవాలని జిల్లా ఎస్పి తెలిపినారు. అనంతరం ఎస్పీ గారు పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్నా ప్రతి యొక్క వర్తికల్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , పరిగి డిఎస్పి శ్రీనివాస్ , తాండూర్ డిఎస్పి బాల కృష్ణ రెడ్డి , డిసిఆర్బి డిఎస్పి జానయ్య , జిల్లా ఇన్స్పెక్టర్ లు , సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలోని వాహనా దారులకు జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):జిల్లాలో త్రైమాసిన పన్ను చెల్లింపు వాహనాలకు చివరి తేదీ :31 జనవరి 2025 న ముగుస్తుంది. మన జిల్లాలో సుమారుగా 5000 పైగా వాహనాల యొక్క పన్ను బకాయిలు దాదాపు 2 కోట్ల రూపాయలు ట్రాకార్స్ ట్రావెల్స్ హార్వేస్టేర్స్ భారీ వాహనాలు, మధ్య , చిన్న వాహనాలు, బోర్ బండ్ల వాహనాలు, గ్రామ పంచాయతీ మరియు మున్సిపల్ వాహనాలు, స్కూల్ బస్సుస్, సీసీ బస్స్ టక్టర్ ట్రావెల్స్ కలవు కావున వాహనదారులు తమ రవాణా వాహనాల యొక్క త్రైమాసిక పన్నును ఈ నెల జనవరి. 31. 2025 లోపు మీసేవలో గానీ ఆన్లైన్లో గానీ చెల్లించగలరు. గడువులోపు చెల్లించని వాహనాలకు అపరాధ రుసుము 200 '/.శాతం చెల్లించవలసి వస్తుంది. కావున మీ వాహన పన్నుని చెల్లించ గలరు. అలాగే జిల్లా రవాణా శాఖ అధికారి ప్రతి ఒక్క వాహనదారులను తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకోమని రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. తద్వారా వాహనానికి సంబంధించిన సమాచారం లైసెన్స్ రెన్యువల్ పిట్నిస్స్ రెన్యువల్, టాక్స్ పేమెంట్స్, మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ అలర్ట్ గా పొందవచ్చు దీనికి సంబంధ సమాచారం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9848528441 జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు.

## అధికారులు విధుల్లో అలసత్వం వహించరాదు ఎమ్మెల్యే శిరీష దేవి



రాజవొమ్మంగి,రంపచోడవరం జనవరి 28 జనం రిపోర్టర్: ప్రభుత్వ అధికారులతో నియోజకవర్గం నుంచి వివిధ మండలాల చెందిన వివిధ పనులు మీద కార్యాలయాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం అధికారులు అందుబాటులో ఉండాలని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి విజయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం ఆమె రంపచోడవరం మండలం బి. వెలమల కోట సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం రికార్డులు పరిశీలించగా సంతకాలు ఉన్నాయి తప్పా సిబ్బంది పూర్తిస్తాయిలో లేకపోవటంతో అసహనం వ్యక్తం చేశారు కేవలం ముగ్గురు మాత్రమే అందుబాటులో ఉండటంతో అందుబాటులో ఉన్న కార్యాలయ సిబ్బంది తో ప్రజా సంక్షేమ పథకాలు వగైరా పనులు నిమిత్తం కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పవద్దని సూచించారు.కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేకపోవటంతో ఐటీడీ ఏ పీవో కె. సింహాచలం తో చరవాణిలో మాట్లాడి శాఖపరమైన చర్యలు కోసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, ఎన్డీయే కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నోటీస్ ఇవ్వకుండా కుర్వ నర్సిములు అనే ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగి ప్రహరీ గోడ కూల్చేసిన వికారాబాద్ మున్సిపల్ అధికారులు. తగు న్యాయం చెయ్యాలని ఆవేదన..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎం ఐ జి కాలనీ (రామయ్య గూడా )లోని, 21 వార్డ్ లో, వికారాబాద్ మండలం జైదు పల్లి గ్రామానికి చెందిన, కుర్వ నర్సిములు అనే ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగి, 2008 సంవత్సరంలో వికారాబాద్ లో 133 గజాలలో ఇళ్ళు కట్టుకున్నాడు. ఇన్ని రోజులలో ఎలాంటి సమస్య రాలేదు, గత సంవత్సరాల కాలం నుండి, మా గ్రామ వాసులు, మా కులస్తులు యగు ఒగ్గు బాలయ్య, ఒగ్గు నర్సిములు అనే వ్యక్తులు,నా ఇళ్ళు రోడ్డు లో కట్టానని, వాళ్ళ ఇంటికి పోవడానికి ఇబ్బందిగా ఉందని గత కొన్ని రోజులనుండి నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు,నేను దివ్యాంగుడిని.నేను ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వికారాబాద్ లో వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాను,మా ఇంటి పక్కల వాళ్ళు ప్రహరీ గోడ విషయంలో నా వైఖల్యాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతూ , ఇబ్బంది పెడుతున్నారు,నా ఇళ్ళు పై మున్సిపల్ అధికారులకు, పదే పదే పిర్యాదు చేస్తున్నారు. అదే విషయమై సోమవారం రోజు మేము ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో,నాకు కనీసం నోటీస్ కూడా ఇవ్వకుండా,మా ఇంటి ముందు ప్రహరీ గోడ కూల్చివేశారు.దీనికి మొత్తం కారకులు,ఒగ్గు నర్సిములు, ఒగ్గు బాలయ్య అనే ఇద్దరు వ్యక్తులు.కావున తగు విచారణ జరిపించి నాకు నా కుటుంబానికి తగు న్యాయం చెయ్యగలరని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశాడు.

## 4 పథకలపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు.. సీఎం కు ఎమ్మెల్యే కు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



అశ్వారావుపేట, జనవరి 28 (తెలంగాణం):రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలు అమలు చేసిన సందర్భంగా అశ్వారావుపేట మండలం,పాతారెడ్డిగూడెంలో సీఎం రేవంత్ రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే అధినారాయణ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.అనంతరం గ్రామస్థులు, నాయకులు స్వీట్లు పంచుకొని సీఎంకు, స్థానిక ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీఆర్ఎస్ పదేళ్లలో చేసిన వాగ్దానాలు నెరవేర్చకపోగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లి, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుల మాటలకు ప్రజలు మోసపోవద్దని పంచాయతీ ఎన్నికల్లో పాతరెడ్డిగూడెం పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ఎమ్మెల్యే ద్వార మరిన్ని ఎన్నో పథకాలు అందుకోవాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మల లచ్చిరెడ్డి,ఉమ్మల జపీన్ రెడ్డి, ఉమ్మల శ్రీనివాసులరెడ్డి, ఉమ్మల రాములమ్మ, ఉమ్మల ధాసిరెడ్డి, ఉమ్మల బాబురెడ్డి, ఉమ్మల విజయశాంతి, కుర్సం రాజులు, చిప్పల రాజిరెడ్డి, చిప్పల రవీంద్రారెడ్డి, చిప్పల లక్ష్మీనారాయణరెడ్డి, బైట గోపాలరావు, కురం శ్రీను, పెనుబల్లి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బంట్వారంలోని సుధాకర్ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద 71 మంది లబ్ధిదారులకు 71,08,236 రూపాయల విలువ గల చెక్కులను స్పీకర్ పంపిణీ చేశారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : బంట్వారం (జనం రిపోర్టర్ ):వికారాబాద్ నియోజకవర్గంలోని బంటారంస్పీకర్ పర్యటనలో భాగంగా బంట్వారం మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 40 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు, రొంపల్లి 30 లక్షలు, తురుమామిడి 40 లక్షలతో చేపట్టే సిసి రోడ్లకు శంకుస్థాపన, ఎన్ఈఆర్జిఎస్ మరియు డిఎంఎఫ్టీ 35 లక్షల నిధులతో బోప్నారం సిసి రోడ్డు పనులకు స్పీకర్ శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా సల్బత్తాపూర్ లో 30 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డుకు స్పీకర్ ప్రారంభోత్సవం గావించారు.ఉపాధి కల్పన కోసం బంట్వారం ప్రాంతంలో కూడా ప్రైవేట్ పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పిఎసిఎస్ చైర్మన్





రామచంద్రారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాములు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతి

సొంత నిధులు రూ. 50,000 రూపాయలను ఇచ్చిన ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు.



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):ల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండలం అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జరిగిన అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథులుగా మంగళవారం రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు హాజరు అయ్యారు.ఈ టోర్నమెంట్లో మొదటి విజేతగా నిలిచిన రఘు కైట్స్ టీం వారికి 30 వేల రూపాయలను,రన్నరప్ గా నిలిచిన దినేష్ లెవేన్స్ టీం వారికి 20వేల రూపాయల క్యాష్ ప్రైజ్ మనీని వారి చేతులు మీదుగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ యువత బాగా చదువుకోవాలని,చెడు అలవాట్లకు గురికాకుండా ఉండాలని,మద్యానికి, గంజాయికి దూరంగా ఉండాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు అదేవిధంగా యువత మంచి లక్ష్యాలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బాలయోగి, వెంకటలక్ష్మి,గొల్లపూడి పెద్దిరాజు,సిద్ధు,జయరాం,సీతామహాలక్ష్మి,యువతి యువకులు,కూటమి పార్టీల శ్రేణులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక పట్ల హర్షం



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఎంపిక కావడం పట్ల అమరచింతలో పలువురు రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జాన్ వెస్లీ చిన్నప్పటినుండి వామపక్ష భావాలతో ఎదిగారని వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్ తెలిపారు. స్వయంకృషితో ఎదిగి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారని అన్నారు.ఆయన ఎంపిక పట్ల అమరచింతలో పలువురు రాజకీయ పార్టీల నాయకులు గ్రామ విద్యావేత్తలు పుర ప్రముఖులు సంతోషం వ్యక్తం చేశారు. జాన్ వెస్లీ కి అభినందనలు తెలిపారు.

## తారు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్...



కరీంనగర్, (జనం రిపోర్టర్ ):కరీంనగర్ రూరల్ మండలం నగునూరు వయా తీగలగుట్టపల్లి మీదుగా రాణిపూర్ వరకు చేపట్టిన ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన తారు రోడ్డు పనులను మంగళవారం రోజున 1వ డివిజన్ కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ , కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ 2022 సంవత్సరంలో ఇక్కడి రహదారి నిర్మాణం కోసం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చొరవతో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద దాదాపు 2 కోట్ల 15 లక్షల రూపాయలతో తీగలగుట్టపల్లి మీదుగా రాణిపూర్ వరకు లింకు రోడ్డుకునిధులుమంజూరయ్యాయన్నారు. కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల ఈ రోడ్డు పనులు జరగలేదని , ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ దృష్టికి రహదారి సమస్యను తీసుకువెళ్లి పనులను పున ప్రారంభించాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవతో పనులు ప్రారంభమయ్యాయని, తీగల గుట్టపల్లి నుండి రాణిపూర్ వరకు ఈ తారు రోడ్డు పనులు పూర్తయితే తీగలగుట్టపల్లి ,నగునూరు, రాణి పూర్ ప్రజలకే కాకుండా రానున్న రోజుల్లో కొత్తపల్లి రైల్వే స్టేషన్ జంక్షన్ కు వెళ్లడానికి ప్రజలందరికీ ఈ రోడ్డు సౌకర్యవంతంగా అందుబాటులో ఉంటుందన్నారు. ఇట్టి రోడ్డు నిర్మాణానికి సహకరించిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ చెప్పారు..

## జాన్ వెస్లీ సొంత ఊరు మరచింతలో సిపిఎం సంబరాలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అమరచింత మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ జాన్ వెస్లీకి రెడ్ సెల్యూట్ తెలియజేస్తూ బాణసంచా కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు బి వెంకటేష్ ఆర్యన్ రమేష్ అజయ్ ఎస్ రాజులు మాట్లాడుతూ కామ్రేడ్ జాన్ వెస్లీ గారు విద్యార్థి యువజన అదేవిధంగా కెవిపిఎస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అంటరానితనానికి వ్యతిరేకంగా సైకిల్ యాత్ర నిర్వహించి అనేక సిపిఎం అనుబంధ సంఘాలలో పని చేస్తూ రాష్ట్ర కార్యదర్శిగా సంగారెడ్డిలో ఎన్నిక కావడం జరిగింది కామ్రేడ్ జాన్ వెస్లీ గారికి సిపిఎం అమరచింత మండల కమిటీ తరఫున విప్లవ జేజే లు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు రాఘవేంద్ర రవి బుచ్చన్న శ్యాంసుందర్ చంటి విష్ణు, డి నరసింహ పి వెంకటేష్ రాఘవ తిరుమల శ్రీను అంజి పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## కోట్ పల్లి మండలం బుగ్గాపురం డిఎంఆర్ ఫంక్షన్ హాల్లో కల్యాణలక్ష్మి, షాది ముభారక్,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు తెలంగాణస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పంపిణీ చేశారు.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : కోట్పల్లి జనవరి 28 (జనం రిపోర్టర్) కోటిపల్లి మండల పరిధిలోని బుగ్గపురం డిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ కింద 48,05,568 రూపాయల చెక్కులను, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నలుగురు లబ్ధిదారులకు సభాపతి చెక్కులను అందజేశారు. అదే విధంగా దీపం పథకం బాండులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జి.అంజయ్య, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ డానియల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారుల భూములలో హెచ్చరిక బోర్డులు దురాక్రమణ దారులను శిక్షించాల్సిందే డ్రైనేజీ రెవిన్యూ శాఖల పనితీరుపట్ల ప్రజల హర్షం



వేటపాలెం జనవరి 28 ( జనం రిపోర్టర్) ఆక్రమణదారుల భూములకు హెచ్చరిక బోర్డు డ్రైనేజీ రెవిన్యూ శాఖల అధికారులకు ప్రజలు హర్షం కబ్జాకు గురైన భూములపై డివిజనల్ స్థాయి అధికారులు దృష్టి సారించారు ప్రభుత్వ అసైన్డ్, డ్రైనేజీ భూములను ఆక్రమించి దర్జాగా పబ్బం గడుపుకుంటున్న అక్రమార్కులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు నాలుగు రోజుల క్రితం మండల పరిధిలోని స్థానిక రైల్వే స్టేషన్ వెనుక వైపు సంతరావూరు వెళ్లే రహదారి ఎడమ చేతి వైపు ప్రక్కన వేటపాలెం రెవిన్యూ గ్రామం నందు 253 సర్వే నంబర్ లో ఐదున్నర ఎకరాల చీరాల సబ్ డివిజనల్ డ్రైనేజీ శాఖకు చెందిన భూమిలో డ్రైనేజీ రెవిన్యూ శాఖల అధికారులు ఉమ్మడిగా హెచ్చరిక బోర్డును పెట్టారు. ఈ సర్వే నంబర్ లో డ్రైనేజీ శాఖకు చెందిన దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో ఉంది తూర్పు వైపు నీటి కాలువ ఉత్తరం సంతరావూరు రోడ్డు పడమర వైపు రొంపేరు మురుగు కాలువ



దక్షిణం కొత్త కాలువ హద్దులుగా ఉన్నాయి ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులు ప్రజా అవసరాలకు కాకుండా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో అన్యాక్రాంతమవుతున్నాయి ఒకరిని చూసి మరొకరు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ ఆక్రమణల వలన కాలువ కట్టలు కుచించుకుపోయి అధిక వర్షం పడిన సమయంలో నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతుంది చుట్టుప్రక్కల పొలాలు ముంపుకు గురవుతున్నాయి రొయ్యల చెరువుల వలన ఏర్పడే వ్యర్థ పదార్థాలు వలన నీటి జలాలు కలుషితం అవుతున్నాయి ఫలితంగా ఆ నీటిని తాగుతున్న ప్రజలు తీవ్ర అనారోగ్య బారిన పడుతున్నారు. భూగర్భ జలాలు కలుషితం కావడంతో పలుచోట్ల రక్షిత మంచినీటి పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేస్తున్నారు. 20 ఏళ్ల క్రితమే అక్రమార్కులు రెవిన్యూ డ్రైనేజీ శాఖల అధికారుల కళ్ళు కప్పి యదేచ్ఛగా అక్రమంగా రొయ్యల చెరువులు తవ్వారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ధనార్జన ఆర్జించారు. ఈ అక్రమ రొయ్యల చెరువుల వలన భూగర్భ జలాలు అడుగంటి త్రాగునీరు కలుషితమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అప్పట్లోనే రాధాకృష్ణపురం ప్రాంత ప్రజలు ఆందోళన నిర్వహించారు. అధికారులకు వినతి పత్రం అందజేశారు రొయ్యల చెరువులను తొలగించి త్రాగునీరు అందించాలని ర్యాలీ సైతం నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అక్రమ రొయ్యల చెరువుల గురించి ఏడేళ్ల క్రితమే విజిలెన్స్ అధికారులు సర్వే నిర్వహించారు. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనట్లు గుర్తించి సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేశారు. అక్రమార్కులు రాజకీయ బలంతో పెట్రేగిపోయారు. దీంతో అధికారులు సాచివేత ధోరణి అవలంబించారు ఎట్టకేలకు డ్రైనేజీ రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా ఆ చెరువులపై చట్టపరమైన చర్యలకు పూనుకోవటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరశురాం గౌడ్



రామడుగు, (జనం రిపోర్టర్ ):బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరశు రాం గౌడ్ డిమాండ్ చేశారు.రామడుగు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ అసెంబ్లీ అధ్యక్షులు యగ్నేష్ ఆదేశాల మేరకు హస్తినాపురం డివిజన్లో ఇందిరాగాంధీ పై, తెలంగాణ పాటల గొంతుక ప్రజా నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరశురాం గౌడ్ మాట్లాడుతు మాజీ ప్రధాని ఇంద్ర గాంధీ పై మరియు ప్రజా నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బండి సంజయ్ ని తెలంగాణ ప్రజానికం క్షమించదని కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బాధ్యత తో మాట్లాడాలని హితవు పలికారు ఇప్పటికైనా బండి సంజయ్ తన తప్పును తెలుసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిచొప్పదండి అసెంబ్లీ సీనియర్ నాయకులు మామిడి దిలీప్ కుమార్ మరియు మండల సీనియర్ నాయకులు పల్లె రాంరెడ్డి, చొప్పదండి అనిల్,మామిడి రాజశేఖర్,పురెల్ల రాహుల్, సంపత్ రెడ్డి,సిరికొండ సాయి తేజ,రాజేష్,మహిపాల్, విక్రమ్,కిరణ్,అభి మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com